

ఇరాన్ ఓడరేవుల దిగ్బంధంలో కీలక పాత్ర పోషించిన నేవీ సెక్రటరీని తొలగించిన అమెరికా

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సీఎంపై పోస్టుల కేసు: వైసీపీ నేత పూడి శ్రీహరి అభ్యర్థనను తోసిపుచ్చిన హైకోర్టు

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 57 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, శుక్రవారం 24-04-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


# అమరావతి రైతులకు చంద్రబాబు సర్కారు గుడ్ న్యూస్

- ల్యాండ్ పూలింగ్ రైతులకు కౌలు పెంచుతూ కీలక నిర్ణయం
- రాష్ట్రానికి ఆదాయాన్నిచ్చే నగరంగా అమరావతి అభివృద్ధి
- వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు సీఆర్డీఏ సమావేశంలో ఆమోదం
- ప్రతిష్టాత్మక విద్యా, ప్రభుత్వ సంస్థలకు భూముల కేటాయింపు
- 2027 నుంచి బిట్స్ పిలానీలో అడ్మిషన్ల ప్రారంభం




అమరావతి రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త అందించింది. వారి జీవనోపాధికి భరోసా కల్పిస్తూ వార్షిక కౌలును గణనీయంగా పెంచుతూ కీలక నిర్ణయం

## భగ్గుమంటున్న ఏపీ.. పలుచోట్ల 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు



రాష్ట్రంలోని 151 మండలాలకు ఈదురుగాలుల హెచ్చరిక 62 మండలాల్లో తీవ్రమైన, 89 మండలాల్లో సాధారణ ఈదురుగాలుల సూచన పలు జిల్లాల్లో 45 డిగ్రీలు దాటి కొనసాగుతున్న ఎండల తీవ్రత శ్రీకాకుళం జిల్లా కొత్తూరులో అత్యధికంగా 45.4 డిగ్రీల ఉష్ణోగ్రత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల సంస్థ సూచన ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. ఓవైపు ఎండలు మండిపోతుండగా, మరోవైపు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) హెచ్చరించింది. శుక్రవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపిన - మిగతా 2 లో

## శస్త్రచికిత్స కారణంగా రాలేకపోతున్నాను

నాదెండ్ల మనోహర్‌కు పవన్ కల్యాణ్ ఫోన్




- ★ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు కన్నుమూత
- ★ ఆయన కుమారుడు, మంత్రి నాదెండ్ల మనోహర్‌కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోన్
- ★ శస్త్రచికిత్స కారణంగా తాను అంత్యక్రియలకు రాలేకపోతున్నట్లు పవన్ విచారం

నాదెండ్ల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఉప ముఖ్యమంత్రి ఈ విషాదం నుంచి మనోహర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ రాజకీయవేత్త నాదెండ్ల భాస్కరరావు

## భారత్ గొప్ప దేశం.. అంతలోనే మాటమార్చిన ట్రంప్!

- ‘నరక కూపం’ వివాదం తర్వాత భారత్‌పై ట్రంప్ ప్రశంసలు
- భారత్ గొప్ప దేశమని, తనకు మంచి స్నేహితుడు ఉన్నాడని వ్యాఖ్య
- అమెరికన్ రేడియో హోస్ట్ వ్యాఖ్యలను ట్రంప్ రీపోస్ట్ చేయడంతో దుమారం
- వివాదంపై ఆచితూచి స్పందించిన భారత విదేశాంగ శాఖ



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌ను ‘గొప్ప దేశం’ అని అభివర్ణిస్తూ, తనకు అక్కడ ఒక ‘చాలా మంచి స్నేహితుడు (మోదీ)’ ఉన్నారని ప్రశంసించారు. అయితే, భారత్‌ను ‘నరక కూపం’ (హెల్ హోల్) అంటూ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలున్న పోడ్‌కాస్ట్‌ను రీపోస్ట్ చేసిన తర్వాత, ట్రంప్ నుంచి ఈ వ్యాఖ్యలు రావడం గమనార్హం. ఇటీవల అమెరికన్ - మిగతా 2 లో

## 14 భారత నౌకలు సేఫ్, మరో 14 ఇంకా అక్కడే!

### హర్మ్యూజ్ జలసంధిలో ఉద్రిక్తత..



హర్మ్యూజ్ జలసంధి నుంచి 14 భారత నౌకలు సురక్షితంగా బయటపడ్డాయన్న కేంద్రం పర్షియన్ గల్ఫ్‌లో మరో 14 నౌకలు ఉన్నట్టు తెలిపిన విదేశాంగ శాఖ ముంద్రా పోర్టుకు వస్తున్న నౌకపై బుధవారం దాడి చేసిన ఇరాన్ నౌకలపై దాడుల ఘటనపై ఇరాన్‌కు భారత్ తీవ్ర నిరసన గత శనివారం రెండు భారత నౌకలపై కాల్పులు జరిపిన ఇరాన్ హర్మ్యూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, గత కొన్ని వారాల్లో 14 భారత నౌకలు ఆ ప్రాంతం నుంచి సురక్షితంగా బయటపడ్డాయని కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది. అయితే, మరో 14 నౌకలు ఇంకా - మిగతా 2 లో

# బెంగాల్‌లో ఇవాళ నమోదైన పోలింగ్ శాతమే దీనికి నిదర్శనం

- బెంగాల్‌లో నేడు 152 స్థానాల్లో తొలి దశ పోలింగ్
- రికార్డు స్థాయిలో పోటెత్తిన ఓటర్లు
- మే 4వ తేదీ బెంగాల్ లో మార్పునకు నాది అంటూ మోదీ హర్షం
- టీఎంసీకి వ్యతిరేకంగా మహిళలు, యువత పోరాటం ప్రారంభించారని వ్యాఖ్యలు




పశ్చిమ బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా దండెత్తింది బీజేపీ కాదని... రాష్ట్రంలోని మహిళలు, యువతే చురుకైన పోరాటాన్ని ప్రారంభించారని ప్రధానమంత్రి

## అక్రమ చొరబాటుదారుల ఆట కట్టిస్తాం




- ❖ బెంగాల్‌ను విముక్తం చేయండి: అమిత్ షా
- ❖ హుగ్లీ జిల్లా బాలాగర్ లో అమిత్ షా బహిరంగసభ
- ❖ బెంగాల్ లో బీజేపీ ప్రభుత్వం రాగానే అక్రమ చొరబాటుదారుల ఆట కట్టిస్తామన్న అమిత్ షా
- ❖ మే 5వ తేదీతో మమతా బెనర్జీ పాలన ముగుస్తుందని ధీమా

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో హుగ్లీ జిల్లా బాలాగర్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారీ బహిరంగసభను నిర్వహించారు.

## యోగి నాయకత్వంపై బీజేపీ హైకమాండ్ క్లారిటీ



- ★ వచ్చే ఏడాది యూపీ అసెంబ్లీ ఎన్నికలు
- ★ యోగి నాయకత్వంలోనే ఎన్నికలకు వెళతామన్న నితిన్ నబీన్
- ★ ఇప్పటికే మిషన్ 2027 పేరుతో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన సమాజ్‌వాదీ పార్టీ

వచ్చే ఏడాది జరగనున్న ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరు అనే ప్రశ్నకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ - మిగతా 2 లో

## టార్గెట్లు కాదు.. భద్రతే ముఖ్యం

### బ్యాంకులకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక ఆదేశాలు



సైబర్ మోసాల కట్టడిపై బ్యాంకులతో హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఉన్నతస్థాయి సమావేశం‘జీరో మూల్ అకౌంట్లు’ లక్ష్యంగా పనిచేయాలని బ్యాంకులకు ఆదేశం అకౌంట్ల సంఖ్య కన్నా పౌర భద్రతకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచ మోసాలకు సహకరించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరిక విదేశాల కేంద్రంగా సైబర్ మోసాలు.. బ్యాంకు అధికారుల పాత్రపై సీపీ ఆందోళన సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేయడంలో బ్యాంకులు కీలకపాత్ర పోషించాలని, ‘జీరో మ్యూల్ అకౌంట్లు’ లక్ష్యంగా పనిచేయాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. గురువారం- మిగతా 2 లో

## రాజకీయ విరామం తీసుకోవాల్సిన సమయం వచ్చింది

- ❖ మల్లికార్జున ఖర్గేపై రామచందర్ రావు సెటైర్లు
- ❖ ఖర్గే రాహుల్ గాంధీ కనుసన్నల్లో నడుస్తున్నాడన్న రాంచందర్ రావు
- ❖ వయసు రీత్యా రిటైర్మెంట్ తీసుకోవడం బెటర్ అని ఎద్దేవా




కాంగ్రెస్ కు ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్య ఎన్నికల వేళ రాజకీయ విమర్శలు తారస్థాయికి చేరుకున్నాయి. ప్రధాని మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

# తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

- ఆర్టీసీ, కాళేశ్వరం, పెన్షన్‌లపై బిగ్ అప్డేట్!
- ఆర్టీసీ సమ్మెపై ప్రభుత్వ విజ్ఞప్తి
- ప్రస్తుతం రెగ్యులర్ ఉద్యోగులకు ?6,200 కోట్లు, రిటైర్డ్ ఉద్యోగులకు
- 8,000 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి
- కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు తీర్పు




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో రాష్ట్రంలోని కీలక అంశాలపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం గురువారం నాడు సుదీర్ఘంగా సాగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో రాష్ట్రంలోని కీలక అంశాలపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం ముగిసిన అనంతరం రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సుదీర్ఘంగా సాగింది.

అఖండ భూమి

శుక్రవారం 24-04-2026

## భారత్ గొప్ప దేశం.. అంతలోనే మాటమార్చిన ట్రంప్!

మొదటిపేజీ తరువాయి - రేడియో హోస్ట్ మైఖేల్ సేవేజ్ తన పాడ్‌కాస్ట్‌లో భారత్, చైనాలను 'నరకకూపాలు'గా అభివర్ణించారు. అమెరికాలో జన్మస్థలం ఆధారంగా పౌరసత్వం (బర్త్‌రైట్ సిటిజన్‌షిప్) ఉండటాన్ని ఆసరాగా చేసుకుని, ఆయా దేశాల మహిళలు తొమ్మిదో నెల గర్భంతో అమెరికాకు వచ్చి పిల్లల్ని కంటున్నారని, తద్వారా సులువుగా పౌరసత్వం పొందుతున్నారని ఆయన ఆరోపించారు. భారతీయులను 'ల్యాప్‌టాప్‌లతో ఉన్న గ్యాంగ్‌స్టర్లు'గా ఆయన వ్యాఖ్యానించారు. ఈ పాడ్‌కాస్ట్ వీడియోను, ట్రాన్‌స్క్రిప్ట్‌ను ట్రంప్ తన సోషల్ మీడియాలో రీపోస్ట్ చేయడంతో పెద్ద దుమారం రేగింది. ఈ వివాదం నేపథ్యంలో ట్రంప్ భారత్‌పై తన వైఖరిని స్పష్టం చేసే ప్రయత్నం చేశారు. 'భారత్ ఒక గొప్ప దేశం. ఆ దేశ నాయకత్వంలో నాకు ఒక మంచి స్నేహితుడు ఉన్నారు' అని ట్రంప్ అన్నట్లు న్యూఢిల్లీలోని అమెరికా ఎంబసీ ప్రతినిధి క్రిస్టోఫర్ ఎల్మ్స్ తెలిపారు. ఈ వివాదంపై భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రంధీర్ జైస్వాల్ స్పందిస్తూ, "మేము కొన్ని నివేదికలు చూశాం, అంతకు మించి మాట్లాడడానికేమీలే దు" అని క్లుప్తంగా బదులిచ్చారు. అమెరికాలో వలస విధానాలు, బర్త్‌రైట్ సిటిజన్‌షిప్‌పై తీవ్రంగా చర్చ జరుగుతున్న సమయంలో ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి. మొత్తంమీద, ఈ వివాదం ద్వారా చెలరేగిన దుమారాన్ని చల్లార్చేందుకే ట్రంప్ భారత్‌తో తన స్నేహాన్ని మరోసారి గుర్తుచేశారని విశ్లేషకులు భావిస్తున్నారు.ద

## భగ్గుమంటున్న ఏపీ.. పలుచోట్ల 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

మొదటిపేజీ తరువాయి - వివరాల ప్రకారం.. శుక్రవారం రాష్ట్రంలోని 62 మండలాల్లో తీవ్రమైన ఈదురుగాలులు, మరో 89 మండలాల్లో సాధారణ ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. దీనికి అదనంగా మరో 7 మండలాల్లో తీవ్రమైన, 31 మండలాల్లో సాధారణ గాలులు కూడా నమోదయ్యే సూచనలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రజలు చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల వద్ద ఆశ్రయం పొందవద్దని సూచించారు. మరోవైపు రాష్ట్రంలో ఎండల తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు. గురువారం పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శ్రీకాకుళం జిల్లా కొత్తూరులో అత్యధికంగా 45.4 డిగ్రీల సెల్సియస్, కడపలో 45.1, మన్యం జిల్లా సాలూరులో 45.1, నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో 44.9 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ విపరీత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## అక్రమ చొరబాటుదారుల ఆట కట్టిస్తాం

మొదటిపేజీ తరువాయి - ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర భద్రత, ఆర్థిక వ్యవస్థపై అక్రమ వలసల ప్రభావాన్ని ఎండగట్టారు. బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం రాగానే ఒక్కరిని కూడా అక్రమంగా సరిహద్దు దాటి రానివ్వబోమని, ఇప్పటికే ఉన్న వారిని గుర్తించి పంపించివేస్తామని స్పష్టం చేశారు. స్థానిక యువతకు దక్కాల్సిన రేషన్, ఉద్యోగాలను ఈ అక్రమ వలసదారులు లాగేసుకుంటున్నారని, ఇది రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఆటంకమని ఆరోపించారు. మీరు వేసే ఓటు కేవలం ఒక ఎమ్మెల్యే కోసమే కాదని, అక్రమ చొరబాటుదారుల నుంచి బెంగాల్ విముక్తి కోసం కూడా అని పేర్కొన్నారు. మే 5వ తేదీతో 'దీదీ' పాలన ముగుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నేడు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి తొలి దశ (152 స్థానాలు) పోలింగ్ జరుగుతోంది. సాయంత్రం 5 గంటల సమయానికే దాదాపు 89 శాతానికి పైగా భారీ ఓటింగ్ నమోదైంది. ఇది మరింత పెరిగే అవకాశం ఉంది.

## 14 భారత నౌకలు సేఫ్, మరో 14 ఇంకా అక్కడే!

మొదటిపేజీ తరువాయి - పర్షియన్ గల్ఫ్‌లోనే ఉన్నాయని తెలిపింది. విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ గురువారం న్యూఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో ఈ వివరాలు తెలిపారు. పశ్చిమాసియాలో ఘర్షణల నేపథ్యంలో, ప్రపంచ చమురు వాణిజ్యంలో ఐదో వంతు జరిగే హార్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. కాల్పుల విరమణ ప్రకటించిన కొన్ని గంటల్లోనే, భారత్‌లోని ముంద్రా పోర్టుకు వస్తున్న 'ఎపామినోడాస్' అనే నౌకపై ఇరాన్ దాడి చేసింది. లైబీరియా జెండాతో ఉన్న ఈ నౌకతో పాటు మరో షిప్‌ను కూడా స్వాధీనం చేసుకున్నట్టు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్జీసీ) ప్రకటించింది. అంతకుముందు గత శనివారం కూడా, అనుమతి పొందిన రెండు భారత నౌకలపై ఇరాన్ దాడి చేసింది. ఈ ఘటనపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఢిల్లీలోని ఇరాన్ రాయబారి మొహమ్మద్ ఫతాలీని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ పిలిపించి మాట్లాడారు. భారత నౌకలపై ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కాల్పులు జరపడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వాణిజ్య నౌకల భద్రతకు భారత్ ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. గతంలో భారత్‌కు వచ్చే నౌకలకు ఇరాన్ సురక్షిత మార్గాన్ని కల్పించిన విషయాన్ని గుర్తు చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, నౌకల రాకపోకలను తిరిగి సులభతరం చేయాలని కోరినట్లు విదేశాంగ శాఖ పేర్కొంది.

## యోగి నాయకత్వంపై బీజేపీ హైకమాండ్ క్లారిటీ

మొదటిపేజీ తరువాయి - స్పష్టమైన సమాధానం ఇచ్చారు. యోగి నాయకత్వంలోనే ఎన్నికల రణక్షేత్రంలోకి వెళతామని ఆయన స్పష్టం చేశారు. "యూపీలో యోగి ఆదిత్యనాథే మా ముఖచిత్రం. ప్రస్తుతం ఆయన నాయకత్వంలోనే ప్రభుత్వం నడుస్తోంది. వచ్చే ఎన్నికల్లోనూ ఆయనే మా సారథి" అని అన్నారు. 2017, 2022 విజయాల తర్వాత 2027లో కూడా ఘనవిజయం సాధించి యూపీలో బీజేపీ హ్యాట్రిక్ సృష్టిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు నేరాలకు నిలయంగా ఉన్న యూపీ, ఇప్పుడు ఎక్స్‌ప్రెస్ వేలు, శాంతిభద్రతలు, పారిశ్రామికాభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని పేర్కొన్నారు. మోదీ-యోగి 'డబుల్ ఇంజిన్' సర్కార్ చేసిన పనులే తమకు వచ్చే ఎన్నికల్లో ఓట్లు తెస్తాయని చెప్పారు. మరోవైపు, అఖిలేశ్ యాదవ్ సారథ్యంలోని సమాజ్‌వాదీ పార్టీ ఇప్పటికే 'మిషన్ 2027' పేరుతో ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ నేపథ్యంలో బీజేపీ ముందస్తుగానే తన సేనానిని ప్రకటించి వ్యూహాత్మకంగా అడుగు వేసింది.

## శస్త్రచికిత్స కారణంగా రాలేకపోతున్నాను

మొదటిపేజీ తరువాయి - నాదెండ్ల మనోహర్‌కు పవన్ కల్యాణ్ ఫోన్ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణం పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో నాదెండ్ల భాస్కరరావు కుమారుడు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు పవన్ కల్యాణ్ ఫోన్ చేసి పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఆయనకు, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, తనకు ఇటీవల శస్త్రచికిత్స జరగడం వల్ల తాను కోలుకుంటున్నానని, బయటకు రాలేని పరిస్థితుల్లో ఉన్నానని మనోహర్‌కు వివరించారు. ఈ కారణంగా నాదెండ్ల భాస్కరరావు గారి అంత్యక్రియలకు హాజరు కాలేకపోతున్నందుకు తన విచారాన్ని వ్యక్తం చేశారు. భాస్కరరావు గారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన సీనియర్ నేతను కోల్పోవడం బాధాకరమని అన్నారు. తండ్రిని కోల్పోయిన పుత్రశోకంలో ఉన్న మంత్రి నాదెండ్ల మనోహర్‌ను పవన్ కల్యాణ్ ఓదార్చారు. ఈ తీవ్ర విషాదం నుంచి ఆయన, వారి కుటుంబ సభ్యులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కష్ట సమయంలో దేవుడు వారికి ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్ జనసేన పార్టీలో కీలక నేతలుగా ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, తన సహచర నేత కుటుంబంలో జరిగిన ఈ విషాదం పట్ల పవన్ కల్యాణ్ స్పందించిన తీరు ప్రాధాన్యత సంతరించుకుంది.

## టార్గెట్లు కాదు.. భద్రతే ముఖ్యం

మొదటిపేజీ తరువాయి - నగరంలోని 45 ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులకు చెందిన 75 మంది సీనియర్ అధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల నుంచి దోచుకున్న డబ్బును మళ్లించేందుకు వాడే 'మ్యూల్ అకౌంట్ల'ను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. ఇటీవల హైదరాబాద్ పోలీసులు నిర్వహించిన 'ఆపరేషన్ ఆక్టోపస్'లో భాగంగా మ్యూల్ అకౌంట్లు తెరిచేందుకు కొందరు బ్యాంకు అధికారులు సైబర్ నేరగాళ్లకు సహకరించినట్లు తేలింది. ఈ నేపథ్యంలో సజ్జనార్ బ్యాంకు అధికారులతో నేరుగా మాట్లాడారు. అదనపు పోలీస్ కమిషనర్ (క్రైమ్స్ ఁ సిట్) ఎం. శ్రీనివాసులు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ... "బ్యాంకు బ్రాంచ్‌లు కొత్త ఖాతాలు తెరిచే టార్గెట్లపై కాకుండా, పౌరుల భద్రత, సంస్థాగత సమగ్రతపై దృష్టి పెట్టాలి. దీనికోసం 'ట్విన్-ఛాలెంజ్' విధానాన్ని ప్రవేశపెట్టాలి. 'జీరో సైబర్ క్రైమ్ బాధితులు', 'జీరో మ్యూల్ అకౌంట్లు' అనే అంశాలను బ్రాంచ్‌ల పనితీరుకు కొలమానంగా (ఖూ×ం) తీసుకోవాలి. ఖాతాల సంఖ్యను పనితీరుకు ప్రామాణికంగా చూడొద్దు" అని సూచించారు. సైబర్ మోసాలకు సంబంధించి తమ సంస్థలో 'జీరో టాలరెన్స్' విధానాన్ని పాటించాలని, బాధితుల పట్ల సానుభూతితో వ్యవహరించి, వారికి జాతీయ హెల్ప్‌లైన్ (1930), సైబర్‌క్రైమ్ పోర్టల్ (ఙఎఎవతీఙతీఱఎవ.స్ట్రశీజ.ఱఅ) గురించి తెలియజేయాలని ఆదేశించారు. మోసపూరిత ఖాతాలు తెరవడంలో పాలుపంచుకున్న కేవైసీ వెరిఫైయర్లపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని, అలాంటి ఉద్యోగులను బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగం నుంచే బ్లాక్‌లిస్ట్ చేయాలని అన్నారు. 'మ్యూల్ హంటర్' వంటి అధునాతన టెక్నాలజీని ఉపయోగించి మోసాలను గుర్తించాలని సూచించారు. కంబోడియా, వియత్నాం, యూఏఈ వంటి దేశాల నుంచి సైబర్ ముఠాలు పనిచేస్తున్నాయని, అవి భారతీయ మధ్యవర్తుల ద్వారా బ్యాంకు అధికారులతో కుమ్మక్కై మ్యూల్ అకౌంట్లను తెరిచి, నిధులను తరలిస్తున్నాయని సజ్జనార్ వివరించారు. ఈ నెట్‌వర్క్‌లను ఛేదించడంలో బ్యాంకుల సహకారం అత్యంత కీలకమని ఆయన తెలిపారు.

# అమరావతి రైతులకు చంద్రబాబు సర్కారు గుడ్ న్యూస్

మొదటిపేజీ తరువాయి - తీసుకుంది. మెట్ట భూములకు ఎకరాకు ఇచ్చే కౌలును రూ.40 వేలకు, జరీబు భూములకు రూ.60 వేలకు పెంచింది. అంతేకాకుండా, రాబోయే పదేళ్లపాటు ప్రతీ ఏటా మెట్ట భూములకు రూ.3 వేలు, జరీబు భూములకు రూ.5 వేల చొప్పున కౌలు పెంచేందుకు కూడా ఆమోదం తెలిపింది. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 60వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం రాజధాని రైతులపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**అభివృద్ధి పనులకు రూ.4,500 కోట్లకు పైగా ఆమోదం**

ఈ సమావేశంలో రాజధాని నిర్మాణానికి సంబంధించి ఆగిపోయిన పనులను తిరిగి ప్రారంభించేందుకు, కొత్త పనులకు శ్రీకారం చుట్టేందుకు వేల కోట్ల రూపాయల విలువైన ప్రతిపాదనలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదముద్ర వేసింది. ఇందులో భాగంగా, అమరావతి క్వాంటం వ్యాలీలో ట్విన్ టవర్ల నిర్మాణం కోసం రూ.1208.41 కోట్లకు పాలనానుమతి ఇచ్చారు. సచివాలయం, జీఏడీ, హెచ్ఓడీ టవర్ల నిర్మాణంలో అత్యంత కీలకమైన ఫాసేడ్, గ్లేజింగ్, క్లాడింగ్ పనుల కోసం రూ.2540 కోట్లు, ఏపీ శాసనసభ భవనంలో వివిధ సివిల్ పనుల కోసం రూ.798 కోట్ల వ్యయానికి అథారిటీ ఆమోదం తెలిపింది. వీటితో పాటు ల్యాండ్ పూలింగ్ స్కీమ్ (ఎల్పీఎస్) జోన్ 11లో రోడ్లు, డ్రైన్లు, నీటి సరఫరా వంటి మౌలిక వసతుల పనులకు, రాజధానిలో 220 కేవీ విద్యుత్ లైన్ల రీరూటింగ్ పనులకు కూడా అనుమతులు మంజూరు చేశారు.

ఆదాయాన్ని ఆర్జించే నగరంగా అమరావతి

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, అమరావతిని కేవలం పరిపాలనా రాజధానిగానే కాకుండా, రాష్ట్రానికి ఆదాయాన్ని ఆర్జించి పెట్టే రెవెన్యూ ఎర్నింగ్ సిటీగా అభివృద్ధి చేయాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రాజధానిలో చేపట్టే ప్రతి నిర్మాణం తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఉండాలని, అదే సమయంలో ప్రపంచస్థాయి ఐకానిక్ డిజైన్లతో అద్భుతమైన అనుభూతిని కలిగించాలని సూచించారు. అమరావతిని హరిత, నీలి నగరంగా (గ్రీన్ అండ్ బ్లూ సిటీ), నివాసయోగ్యమైన నగరంగా (లివబుల్ సిటీ) తీర్చిదిద్దుతున్నామని పునరుద్ఘాటించారు. విజయవాడను అమరావతితో అనుసంధానించేలా కృష్ణా నదిపై నిర్మించే బ్రిడ్జిని ఒక ఐకానిక్ సింబల్‌గా నిర్మించాలని ఆదేశించారు.

**ఆర్థిక, విద్యా కేంద్రంగా ప్రణాళికలు**

అమరావతిని రాష్ట్రానికి ఒక గ్రోత్ ఇంజన్‌గా మార్చాలని, పెట్టుబడులకు, ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా తీర్చిదిద్దాలని సీఎం ఆకాంక్షించారు. ఇందులో భాగంగా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు స్థలాలు కేటాయించాలని, హైరైజ్, ఐకానిక్ భవనాల నిర్మాణానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. నీరు, విద్యుత్, గ్యాస్‌తో పాటు డిస్ట్రిక్ట్ కూలింగ్ వ్యవస్థను కూడా డక్ట్‌ల ద్వారా సరఫరా చేసే ఆధునిక మౌలిక వసతులపై దృష్టి పెట్టాలన్నారు. రాజధాని ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఇదే సమావేశంలో సెబీ, స్వామినారాయణ్ గురుకుల్ ఇంటర్నేషనల్ స్కూల్, డీఏవీ పాఠశాల, అగ్నిమాపక శాఖ, ఆప్కాబ్ వంటి పలు సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫార్సులకు అథారిటీ ఆమోదం తెలిపింది.

**2027 నుంచి బిట్స్ పిలానీ అడ్మిషన్లు**

అంతకుముందు, ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ బిట్స్ పిలానీ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమై అమరావతి క్యాంపస్ నిర్మాణ పురోగతిని వివరించారు. రూ.250 కోట్ల వ్యయంతో మూడు దశల్లో క్యాంపస్ నిర్మిస్తున్నామని, 2027 విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్లు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ క్యాంపస్‌లో క్వాంటం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) విభాగాలను ఏర్పాటు చేస్తున్నట్లు, మొత్తం 10 వేల మంది విద్యార్థులకు విద్యనందించేలా నిర్మాణాలు చేపడుతున్నట్లు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం, క్వాంటం టెక్నాలజీ రంగంలో స్టార్టప్‌లను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పరిణామాలతో అమరావతి నిర్మాణం తిరిగి పట్టాలెక్కిందని, రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని స్పష్టమవుతోంది.

# బెంగాల్‌లో ఇవాళ నమోదైన పోలింగ్ శాతమే దీనికి నిదర్శనం

మొదటిపేజీ తరువాయి - నరేంద్ర మోదీ అన్నారు. గురువారం 152 నియోజకవర్గాల్లో జరిగిన తొలిదశ అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన అధిక ఓటింగ్ శాతమే దీనికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. బెంగాల్ లో సాయంత్రం 5 గంటల సమయానికి 89.93 శాతం ఓటింగ్ నమోదైంది. రెండో దశ ఎన్నికలు ఏప్రిల్ 29న జరగనున్న నేపథ్యంలో, దక్షిణ 24 పరగణాల జిల్లాలోని మధురాపూర్‌లో నిర్వహించిన ప్రచార సభలో ప్రధాని మాట్లాడారు. తీవ్రమైన ఎండను కూడా లెక్కచేయకుండా ఓటర్లు పోటెత్తడం చూస్తుంటే, మే 4వ తేదీ కేవలం ఫలితాల రోజు మాత్రమే కాదని, పశ్చిమ బెంగాల్‌లో మార్పునకు నాంది పలికే రోజని రుజువు చేస్తోందని మోదీ పేర్కొన్నారు. "ఈరోజు ఓటర్లలో కనిపించిన ఉత్సాహం, ముఖ్యంగా మహిళలు, తొలిసారి ఓటు హక్కు వినియోగించుకుంటున్న యువతలో కనిపించిన ఆసక్తి, తృణమూల్ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నిజమైన పోరాటాన్ని ప్రారంభించింది వారేనని నిరూపించింది" అని ఆయన వివరించారు. ఇటీవల లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ చట్ట సవరణను అడ్డుకోవడంలో తృణమూల్ కాంగ్రెస్ పోషించిన పాత్రతో ఆ పార్టీ అసలు స్వరూపం రాష్ట్రంలోని మహిళలకు అర్థమైందని మోదీ అన్నారు. "లోక్‌సభలో జరిగిన పరిణామాలతో తృణమూల్, ఇతర ప్రతిపక్ష పార్టీల మహిళా వ్యతిరేక వైఖరి బయటపడింది. అందుకే ఈ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్‌కు గట్టి గుణపాఠం చెప్పాలని బెంగాల్ మహిళలు నిర్ణయించుకున్నారు. మహిళా సాధికారతకు అడ్డంకిగా నిలిచినందుకు ఈసారి తృణమూల్‌ను వారు కచ్చితంగా శిక్షిస్తారు. బెంగాల్ కాళీమాత, దుర్గామాత వెలసిన నేల. కానీ తృణమూల్ పాలనలో ఇక్కడ మహిళలకు భద్రత లేదు. కాబట్టి మీ ఓటు అన్నింటినీ మారుస్తుంది. ఇకపై అన్యాయాన్ని సహించవద్దు" అని ఆయన పిలుపునిచ్చారు. పశ్చిమ బెంగాల్‌లో 15 ఏళ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలనకు మే 4వ తేదీ గడువు తేదీ అవుతుందని మోదీ జోస్యం చెప్పారు. అవినీతి, దోపిడీ, హింస, మహిళలపై నేరాలతో నిండిన చీకటి రోజులు ఆ రోజుతో ముగిసిపోతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత, అక్రమ చొరబాట్ల విషయంలో శూన్య సహన విధానాన్ని అవలంబిస్తామని స్పష్టం చేశారు. "దక్షిణ 24 పరగణాల జిల్లాలో స్థానిక మత్స్యకారుల హక్కుల వాటాను అక్రమ చొరబాటుదారులు లాక్కుంటున్నారు. కానీ తృణమూల్ కాంగ్రెస్ మాత్రం తమ ఓట్ల కోసం అక్రమ చొరబాట్లను కొనసాగించాలని కోరుకుంటోంది. అక్రమ చొరబాటుదారులపై ఎలాంటి చర్యలు తీసుకున్నా తృణమూల్ వ్యతిరేకిస్తోంది" అని ప్రధాని ఆరోపించారు.

# తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

మొదటిపేజీ తరువాయి - కేబినెట్ వివరాలను వెల్లడించారు. ముఖ్యంగా సమ్మె బాట పట్టిన ఆర్టీసీ కార్మికుల సమస్యలు, కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు తీర్పు, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వంటి అంశాలపై ప్రభుత్వం తన స్పష్టమైన వైఖరిని ప్రకటించింది.

**ఆర్టీసీ సమ్మెపై ప్రభుత్వ విజ్ఞప్తి**

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) కార్మికులు చేపట్టిన సమ్మెపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించింది. కార్మికులు సమ్మెను విరమించి, సంయమనం పాటించాలని ఈ సందర్భంగా కేబినెట్ విజ్ఞప్తి చేసింది. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అత్యంత చిత్తశుద్ధితో ఉందని, అందుకే అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేసినట్లు గుర్తుచేసింది. సమస్యలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయని భావిస్తున్న ప్రభుత్వం, రేపు ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో జరగబోయే చర్చలకు రావాలని కార్మిక సంఘాలను కోరింది.

**కాళేశ్వరంపై విచారణ..**

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై మంత్రివర్గం లోతుగా విశ్లేషించింది. జ్యుడిషియల్ కమిషన్ నియామకాన్ని కానీ, అది ఇచ్చిన నివేదికను కానీ హైకోర్టు తప్పుబట్టలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. కేవలం పిటిషనర్లకు నోటీసులు ఇవ్వలేదనే సాంకేతిక కారణాల వల్లనే కొన్ని అంశాలపై కోర్టు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు పేర్కొంది. ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై ఇప్పటికే సిబిఐ (జదీ×) దర్యాప్తుకు ప్రభుత్వం జీవో జారీ చేసిందని, అయితే తొమ్మిది నెలలు గడుస్తున్నా విచారణ మొదలుకాకపోవడంపై అసహనం వ్యక్తం చేసింది. హైకోర్టు తీర్పు సిబిఐ విచారణకు ఎలాంటి అడ్డంకి కాదని న్యాయ నిపుణులు తేల్చిన నేపథ్యంలో, దర్యాప్తును వేగవంతం చేయాలని మరోసారి సిబిఐని కోరాలని నిర్ణయించారు. అవసరమైతే ఢిల్లీలోని న్యాయ నిపుణుల సలహా మేరకు సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు కూడా ప్రభుత్వం సిద్ధమవుతోంది.

**ఉద్యోగుల బకాయిల చెల్లింపు..**

గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన ప్రభుత్వ ఉద్యోగుల బకాయిల అంశంపై కేబినెట్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం రెగ్యులర్ ఉద్యోగులకు ?6,200 కోట్లు, రిటైర్డ్ ఉద్యోగులకు ?8,000 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, రిటైర్డ్ ఉద్యోగులు ఆఫీసుల చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ బకాయిల చెల్లింపు కోసం అవసరమైతే మంత్రులు, ప్రజా ప్రతినిధుల జీతాల నుండి 50 శాతాన్ని వెచ్చించాలని కేబినెట్ సభ్యులు ఉదారంగా ముందుకు వచ్చారు. వంద రోజుల్లోగా ఈ బకాయిల చెల్లింపులకు తగిన ఏర్పాట్లు చేయాలని, రిసోర్స్ మొబిలైజేషన్ సబ్ కమిటీ వెంటనే ఉద్యోగ సంఘాలతో చర్చించాలని ఆదేశించింది.

### గచ్చిబౌలి స్టేడియం అభివృద్ధి..

హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (ప్రా) పద్ధతిలో 64 ఎకరాల్లో 21 రకాల క్రీడలకు సంబంధించిన సౌకర్యాలను కల్పించనున్నారు. అవుట్‌డోర్ స్టేడియం సామర్థ్యాన్ని ప్రస్తుతం ఉన్న 20 వేల నుండి 50 వేలకు పెంచాలని, స్విమ్మింగ్ పూల్ సామర్థ్యం పెంపుతో పాటు స్టేడియం ప్రాంగణంలోనే ఒక స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మిగిలిన 12 ఎకరాలను కమర్షియల్ యాక్టివిటీస్‌కు కేటాయించి, దాని ద్వారా వచ్చే ఆదాయాన్ని క్రీడాకారుల శిక్షణ, వసతి మరియు స్టేడియం నిర్వహణకు ఉపయోగించనున్నారు.

**చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు ఊతం**

మంథని నియోజకవర్గ ప్రజల చిరకాల కోరికైన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. భూసేకరణ సమస్యల వల్ల పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టు కోసం మిగిలిన భూమిని సేకరించేందుకు 166.67 కోట్లను కేబినెట్ మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే మహాదేవ్‌పూర్, కాటారం, మల్హర్ రావు మరియు మహాముత్తారం మండలాల్లోని 63 గ్రామాలకు చెందిన దాదాపు 45 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది.

### ఇతర కీలక నిర్ణయాలు..

పదవీ కాలం పూర్తయిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలకు నామినేటెడ్ పద్ధతిలో పాలకవర్గాలను నియమించేందుకు ఆమోదం లభించింది. మంచిర్యాల జిల్లా హాజీపూర్ రెవెన్యూ పరిధిలో, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు సమీపంలో ఒక భారీ 'ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్' ఏర్పాటుకు మంత్రివర్గం నిర్ణయించింది. దీనికోసం ఇరిగేషన్ శాఖకు చెందిన 85.10 ఎకరాల భూమిని మత్స్య శాఖకు బదిలీ చేశారు.

# రాజకీయ విరామం తీసుకోవాల్సిన సమయం వచ్చింది

మొదటిపేజీ తరువాయి - చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో, కేంద్ర ఎన్నికల సంఘం ఆయనకు నోటీసులు జారీ చేసింది. ఈ పరిణామంపై తెలంగాణ బీజేపీ నేత రాంచందర్ రావు తీవ్రంగా స్పందించారు. ఖర్గే గా తన సొంత నిర్ణయాలతో కాకుండా, పూర్తిగా రాహుల్ గాంధీ కనుసన్నల్లోనే నడుస్తున్నారని ఆయన ఆరోపించారు. వయసు రీత్యా ఆయన రాజకీయాల నుంచి రిటైర్మెంట్ తీసుకోవడం ఉత్తమమని, ఆయన చేసే ప్రతి తప్పుడు ప్రకటనకు రాహుల్ గాంధీ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రజలే రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారని ఆయన వ్యాఖ్యానించారు. మరోవైపు, నేడు పశ్చిమ బెంగాల్ లోక్‌సభ తొలి దశతో పాటు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. బెంగాల్ ఓటర్లు ఎటువంటి భయం లేకుండా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రాంచందర్ రావు కోరారు. ఎన్నికల సంఘం అక్కడ పటిష్ఠమైన భద్రత కల్పించిందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మే 4న వెలువడబోయే ఫలితాలు ఈ రెండు రాష్ట్రాల్లోనూ బీజేపీకి సానుకూలమైన భారీ మార్పును తీసుకువస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# సీమైన్లను పెట్టే బోట్లను పేల్చేయండి.. నౌకాదళానికి ట్రంప్ కీలక ఆదేశాలు

అమెరికా, ఇరాన్ మధ్య ఘర్షణలు మరో కొత్త ప్రమాదకర దశలోకి ప్రవేశించాయి. హొర్ముజ్ జలసంధిలో మందుపాతరలు(సీమైన్స్) అమర్చుతున్నట్లు అనుమానించే పడవలకు ఆయుధాలతో బుద్ధి చెప్పాలని అధ్యక్షుడు ట్రంప్ అమెరికా నౌకాదళాన్ని ఆదేశించారు. హొర్ముజ్ జలసంధిలో సీమైన్స్ అమరుస్తున్నట్లు అనుమానించిన ఏ పడవనైనా కాల్చి నాశనం చేయండని ఆయన నౌకాదళానికి ఆదేశాలు జారీచేశారు. హొర్ముజ్ జలసంధి జలాల్లో మందుపాతరలు పెడుతున్న ఏ పడవనైనా, అవి చిన్న పడవలు అయినప్పటికీ (వారి నౌకాదళానిక చెందిన 159 ఓడలన్నీ సముద్ర గర్భంలో ఉన్నాయి) కాల్చి ధ్వంసం చేయమని అమెరికా నౌకాదళాన్ని ఆదేశించాను. ఈ విషయంలో సంకోచించరాదు అని ట్రూత్ సోషల్ పోస్టులో ట్రంప్ పేర్కొన్నారు. జలసంధిలో మందుపాతలరను తొలగించే కార్యక్రమం ఇప్పటికే చేపట్టిందని ఆయన చెప్పారు.

**ఇరాన్ నాయకత్వంలో విభేదాలు**



ఈ పోస్టు తర్వాత కొన్ని నిమిషాలకే ట్రంప్ మరో పోస్టులో ఇరాన్ నాయకత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ తమ నాయకుడు ఎవరో తేల్చుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నది! వాళ్లకు అసలు తెలియడం లేదు. యుద్ధభూమిలో ఘోరంగా ఓడిపోతున్న పిడివాదులకు , అసలు మితవాదులు కాకపోయినా గౌరవం పొందుతున్న మితవాదులకు మధ్య జరుగుతున్న ఈ అంతర్గత పోరాటం సరదాగా ఉంది అంటూ ట్రంప్ వ్యాఖ్యానించారు. జలసంధిపై అమెరికాకు పూర్తి నియంత్రణ ఉందని, ఏ నౌక కూడా లోపలకు ప్రవేశించదు లేదా బయటకు వెళ్లదని ట్రంప్ పేర్కొన్నారు.

**సీమైన్లతో పరేషాన్**

సీమైన్ల ముప్పు తీవ్రత మొదట్లో అనుకున్న దాని కంటే ఎక్కువగా ఉండవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. ది న్యూయార్క్ టైమ్స్ ప్రకారం ఘర్షణ సమయంలో తాను అమర్చిన మైన్లన్నింటినీ గుర్తించలేకపోవడం వల్ల ఇరాన్ ఆ జలసంధిని పూర్తిగా తిరిగి తెరవడానికి ఇబ్బంది పడుతున్నది. చిన్న పడవల ద్వారా కొన్ని మైన్లను ఇరాన్ అమర్చింది. అయితే వాటిని కచ్చితంగా ఎక్కడ అమర్చిందీ నమోదు చేయలేకపోయారని పత్రిక తెలిపింది.

అఖండ భూమి

శుక్రవారం 24-04-2026

## శ్రీశైల దేవస్థానం శ్రీ స్వామి అమ్మవార్ల,హుండీ లెక్కింపు





**శ్రీశైలం ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి .4,83,22,554,లు నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 33 రోజులలో 21.03.2026 నుండి 22.04.2026 వరకు సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 162 గ్రాముల 200మిల్లీగ్రాముల బంగారు, 4కేజీల180 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 144 యుఎస్ఏ డాలర్లు,9870 శ్రీలంక రూపి 90 యు.ఎ.ఇ దిర్హమ్స్,120 సౌదీరియాల్స్, 20 ఇంగ్లాండు పౌండ్స్ 151 మలేషియా రింగిట్స్ , 25-- ఆస్ట్రేలియా డాలర్లు, 30 యూరోలు, 25కెనడా డాలర్లు, 1 కువైట్ దినార్, 30 న్యూజిలాండ్ డాలర్లు మొదలైనవి ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపును కార్యనిర్వహణాధికారి యం శ్రీనివాసులు. పర్యవేక్షించారు. ఈ కార్యక్రమములో పలువిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు హుండీ లెక్కింపు పర్యవేక్షణలో పాల్గొన్నారు. హుండీల లెక్కింపులో సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

## ముమ్మురంగా ముందస్తు ఆస్తి పన్ను వసూళ్ల కార్యక్రమం



**చిలకలూరిపేట ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** పురపాలక సంఘం పరిధిలో ఆస్తిపన్ను వసూళ్ల ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. ప్రభుత్వం కల్పించిన రాయితీని వినియోగించుకోవడానికి ప్రజలు ఉత్సాహం చూపుతున్నారు.

**ఆస్తిపన్నుపై 5% రాయితీ...**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, ఏప్రిల్ నెలలో ముందస్తుగా ఆస్తిపన్ను చెల్లించే వారికి 5% రాయితీ కల్పిస్తున్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీహరిబాబు పుర ప్రజలను కోరారు. రెవెన్యూ ఆఫీసర్ పి. సుబ్బారావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లు గిరిబాబు ఖాదర్ ల ఆధ్వర్యంలో పన్ను వసూళ్ల కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది.గురువారం నాడు పట్టణంలోని ప్రముఖ విజయ్ కృష్ణ హాస్పిటల్ యాజమాన్యం తమ ఆస్తిపన్ను కింద ?1,12,000 చెల్లించారు.పన్ను చెల్లించిన వారికి అధికారులు స్వయంగా రసీదులను అందజేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ ముందస్తు పన్ను చెల్లింపు ద్వారా ఆర్థిక ప్రయోజనం పొందవచ్చని, పురపాలక సంఘ కార్యాలయంలో పన్ను చెల్లించి ఈ 5% రాయితీని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. పన్ను చెల్లింపుదారులు తమ రసీదులను కార్యాలయంలో వెంటనే పొందవచ్చు. దీనివల్ల అదనపు పెనాల్టీల భారం తప్పడమే కాకుండా ప్రభుత్వ రాయితీ కూడా లభిస్తుందనీ అన్నారు కార్యక్రమంలో సచివాల అడ్మిన్ సెక్రెటరీ వరప్రసాద్ రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు

## మున్సిపల్ షాపుల బహిరంగ వేలం నిర్వహణ

గాంధీ పార్కు షాపుల వేలం పాట వాయిదా....!



**చిలకలూరిపేట ఏప్రిల్ 23( అఖండ భూమి న్యూస్):** మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు ఆదేశాలతో రెవెన్యూ ఆఫీసర్ పొత్తూరి సుబ్బారావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గిరిబాబు ఆధ్వర్యంలో నేడు ఉదయం 11:00 గంటలకు బహిరంగ వేలం నిర్వహించారు. ముందుగా ?శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు మున్సిపల్ కాంప్లెక్స్‌లోని 17, 19, 20, 24.?ఈ 4 షాపులకు వేలం పాట నిర్వహించగా, వ్యాపారులు వాటిని దక్కించుకున్నారు.

**గాంధీ పార్కు షాపుల వేలం వాయిదా....!**

గాంధీ పార్కు దక్షిణం వైపు ఉన్న 18 షాపుల వేలం ప్రక్రియ నిలిచిపోయింది.?షాపు నంబర్లు: 2, 4, 5, 6, 7, 8, 9, 10, 11, 14, 15, 16, 17, 18, 20, 21, ూా ు దీ. లకుమున్సిపల్ అధికారులు నిర్ణయించిన అద్దెలు ప్రస్తుత మార్కెట్ ధరల కంటే చాలా ఎక్కువగా ఉండటంతో, వేలంలో పాల్గొనేందుకు ఎవరూ ముందుకు రాలేదు.అద్దెలు భారీగా ఉన్నందున వాటిని తగ్గించాలని వ్యాపారుల అధికారులను కోరుతున్నారు.గాంధీ పార్కు షాపుల పాటలో పాల్గొనేందుకు ఎవరూ ఆసక్తి చూపకపోవడంతో అధికారులు ఆ వేలం పాటను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అద్దె రేట్ల విషయంలో అధికారులు పునరాలోచన చేయాలని కాంప్లెక్స్ లోని వ్యాపారులు విన్నతులు వ్యక్తం చేశారు ,

## నందికొట్కూరు బస్టాండ్ పైకప్పు ప్రమాదకరం-ఎస్.డి.పి.ఐ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కు వినతి పత్రం...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు పట్టణంలో ఉన్నా ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న పైకప్పు పాతబడి ప్రమాదకరంగా పెచ్చులు ఊడిపోతుండడంతోప్రయాణికుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితి నెలకొంది అని ఎస్.డి.పి.ఐ ప్రతినిధులు అన్నారు.ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గురువారం ఎస్.డి.పి.ఐ ప్రతి నిధులు డిపో మేనేజర్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్.డి.పి.ఐ ప్రతినిధులు మాట్లాడుతూ బస్టాండ్‌లో రోజూ వందలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో పైకప్పు నుంచి పెచ్చులు ఊడిపోవడం ప్రమాదకరమని ఎస్.డి.పి.ఐ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.ఎప్పుడు ప్రమాదం సంభవిస్తుందో ప్రయాణికులకు తెలియని పరిస్థితిలో ఉన్నందున వెంటనే మరమ్మతులు చేపట్టాలని వారు డిపో మేనేజర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్.డి.పి.ఐ జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ రెహమాన్,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి అన్వర్ భాష,అసెంబ్లీ కార్యదర్శి ఆరిఫ్,అసెంబ్లీ కమిటీ సభ్యులు మహమ్మద్ రఫీ,హాజీ నగర్ బ్రాంచ్ కమిటీ సభ్యులు రఫీ మరియు మొయిజ్ తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్ల భాస్కరరావు పార్థివదేహానికి నివాళి అర్పించిన జనసేన ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర



**నర్సీపట్నం ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మరణం పట్ల జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో ని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ నివాసానికి వెళ్లి నాదెండ్ల భాస్కరరావు పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ నాదెండ్ల భాస్కర్ రావు ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన గొప్ప నాయకుడని, ఆయన రాజకీయ జీవితం ఎంతో మందికి ఆదర్శమని పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజా జీవితంలో కొనసాగిన భాస్కరరావు న్యాయవాదిగా రాజకీయవేత్తగా విశేష గుర్తింపు పొందారని పేర్కొన్నారు. విజయవాడ ఈస్ట్, వేమూరు నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేగా, ఖమ్మం నుంచి ఎంపీగా ప్రజలకు సేవలందించిన ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటని అన్నారు. ప్రజా సమస్యలపై లోతైన అవగాహనతో ఆయన పనిచేసిన తీరు స్ఫూర్తిదాయకమని తెలిపారు. అలాగే దుఃఖసమయంలో నాదెండ్ల మనోహర్కి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ లోటు తీరనిదని, భగవంతుడు కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన తాటిపర్తి

యర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రి దుస్థితి,కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు.



**యర్రగొండపాలెం,ఆర్ సి ఇంచార్జ్ ) ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించి,అవినీతి వ్యవస్థకు తెరలేపుతోందని నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి విమర్శించారు.గురువారం నాడు నియోజకవర్గ కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అకస్మాత్తుగా తనిఖీ చేశారు.వార్డు వార్డుకు తిరుగుతూ రోగులతో నేరుగా మాట్లాడి ఆసుపత్రి సిబ్బంది పనితీరుపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు.ఈ సందర్భంగా ఎక్కువ మంది రోగులు భోజన సదుపాయం చాలా నాసిరకం స్థాయిలో ఉందని,సరైన సమయానికి ఆహారం అందడం లేదని,పరిశుభ్రత లోపిస్తున్నదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఈ విషయాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే,స్థానిక సూపరింటెండెంట్ మరియు వైద్యశాల సిబ్బంది పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఆసుపత్రిలో రోగులకు అందించాల్సిన కనీస సదుపాయాలు కూడా సరిగా లేవని,ఇది పూర్తిగా నిర్వీర్యమైన వ్యవస్థను సూచిస్తోందని వ్యాఖ్యానించారు.నేను మళ్ళీ వచ్చే సమయానికి భోజన సదుపాయం,పరిశుభ్రత,వైద్యుల పనితీరు అన్ని మారాలి లేకపోతే కఠిన చర్యలు తప్పవు అని స్పష్టం చేశారు.అలాగే ఆసుపత్రిలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూపరింటెండెంట్‌కు సూచించారు.రోగుల ఆరోగ్యం కంటే నిర్లక్ష్యం ఎక్కువగా కనిపిస్తోందని మండిపడ్డారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంపై కూడా ఎమ్మెల్యే తీవ్ర విమర్శలు గుప్పించారు.ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాల్సిన బాధ్యతను విస్మరించి,వాటిని నిర్వీర్యం చేసే విధంగా పాలన సాగుతోందని అన్నారు.ముఖ్యంగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.పెద్ద పెద్ద హామీలు ఇచ్చినా గ్రామీణ స్థాయిలో మాత్రం ప్రజలకు కనీస వైద్య సేవలు కూడా అందడం లేదని విమర్శించారు.ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు చివరి ఆశ్రయం కావాల్సిన పరిస్థితిలో,అవి ఈ స్థాయికి పడిపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.వెంటనే చర్యలు తీసుకుని పరిస్థితిని మెరుగుపరచాలని,లేకపోతే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత తప్పదని హెచ్చరించారు.

## శ్రీశైలం నీటి ముంపు (98 జీ.వో) బాధితులకు సంఘీ భావం తెలిపిన నందికొట్కూరు పి.వి.రావు మాల మహానాడు తాలూకా కమిటీ సభ్యులు...!!

పీ.వీ.రావు మాల మహానాడు తాలూకా అధ్యక్షుడు డాక్టర్,డి.వెంకటేష్ ఆధ్వర్యంలో 98 జీ.వో బాధితులకు సంఘీ భావం...!!

98 జీ.వో బాధితులు దాదాపుగా 29 రోజులు రిలే నిరాహార దీక్షలు..!!

స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి.తారక రామారావు 98 జీ.వో బాధితులకు ఉద్యోగాలు కల్పించారు...!!

ఏ ప్రభుత్వం 98 జీ.వో బాధితులకు ఉద్యోగాలు ఇవ్వ లేదు...!!

ఇప్పటి వరకు దాదాపు 32 మంది ఆత్మహత్య చేసుకున్నారు...!!

**నందికొట్కూరు ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో అల్లూరు రోడ్ లోని పొట్టి శ్రీరాములు సర్కిల్లో 98 జీ.వో బాధితులు దాదాపుగా 29 రోజులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు.వారికి మద్దతుగా పి.వీ.రావు మాల మహానాడు కమిటీ ఈరోజు సంఘీ భావం తెలియజేసింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నందికొట్కూరు తాలూకా పీ.వీ.రావు మాల మహానాడు అధ్యక్షుడు డాక్టర్,డి.వెంకటేష్ మాట్లాడుతూ

స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వర్యులు నందమూరి.తారక రామారావు హాయంలో 98 జీ.వో బాధితులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది.అప్పటి నుండి ఇప్పటి వరకు మిగిలిన 98 జీ.వో బాధితులకు ఏ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తుంది.ఇప్పటికే దాదాపు 32 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు.శ్రీశైలం డ్యాం కోసం సర్వస్వం కోల్పోయి నిలువ నీడ లేక రోడ్డున పడ్డ 98 జీ.వో బాధితులు,ఉద్యోగాలు వస్తాయని దశాబ్దాలు ఎదురు చూసిన వారి ఆశ అందరిని ద్రాక్ష గానే మిగిలింది.కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి 98 జీ.వో బాధితులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.వారి పోరాటానికి సంపూర్ణ మద్దతుగా ఉంటామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పి.వి.రావు మాల మహానాడు తాలూకా నాయకులు బండారి.శ్రీనివాసులు,మాధవరం. రంగస్వామి,కేడెం. ఏసురత్నం,చేరుకు.నడిపెన్న,అరే.విజయ కుమార్,అరే.రాజు ,జైపాల్,తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో మహిళా బిల్లు ఓడిపోవడానికి కమ్యూనిస్టులు,ఇండియా కూటమే కారణం అని అసత్య ఆరోపణలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం...!!

సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.హరినాథ్ డిమాండ్...!!

పార్లమెంటులో మహిళా బిల్లు తీసుకొచ్చే చిత్తశుద్ధి మీకు లేదు...!!

దేశ రాష్ట్రపతి ప్రథమ పౌరురాలు ద్రౌపతి ముర్మును నూతన పార్లమెంటు భవనం ప్రారంభోత్సవానికి ఆహ్వానించక పోవడం మీకు సిగ్గుచేటు...!!

మణిపూర్ లో ఎస్టీ మహిళను దారుణంగా హత్య చేస్తే కనీసం వారిని పరామర్శించలేదు...!!

కేంద్ర ప్రభుత్వ మాటలు దెయ్యాలు,వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయి...!!

కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ శక్తిగా అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న మోడీ,అమీషా విధానాలను ఎండగట్టాలని డి.హరినాథ్ పిలుపు...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** శ్రీకాకుళం జిల్లా,పలాస మండలం కోసంగిపురం జంక్షన్ వద్ద జరిగిన సి.పి.ఐ (ఎం.ఎల్)లిబరేషన్ బహిరంగ సభలో కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లు పార్లమెంటులో ఓడిపోవడానికి కమ్యూనిస్టులు ఇండియా కూటమే కారణమని అసత్య ఆరోపణలు చేయటాన్ని డి.హరినాథ్ తీవ్రంగా ఖండించారు.మహిళా బిల్లు తీసుకొచ్చే చిత్తశుద్ధి మీకు లేదని ఆరోపించారు.దేశ రాష్ట్రపతి ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్మును నూతన పార్లమెంటు భవనం ప్రారంభోత్సవానికి ఆహ్వానించక పోవడం సిగ్గుచేటని విమర్శించారు.మణిపూర్ లో ఎస్టీ మహిళను పరమ దారుణంగా హత్య చేస్తే కనీసం వారిని పరామర్శించని మీరు మహిళల హక్కుల గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని డి.హరినాథ్ ఎద్దేవా చేశారు.మహిళల భూజాల మీద తుపాకి పెట్టి డీలిమిటేషన్ బిల్లు దొడ్డి దారిన ఆమోదింప చేయాలని చూసిన మీ ప్రయత్నాలను ఇండియా కూటమి కమ్యూనిస్టులు ఐక్యంగా తిప్పి కొట్టారని డి.హరినాథ్ అన్నారు.ఎన్నికల నోటిఫికేషన్ ఉండగా మహిళా ఓట్లను ప్రలోప పరచుకోవటానికి ప్రత్యేక పార్లమెంట్ సమావేశం ఏర్పాటు చేసిన మోడీని ఎన్నికల కోడ్ ధిక్కరించి నందుకు ఎన్నికల కమిషన్ చర్య తీసుకోవాలని డి.హరినాథ్ డిమాండ్ చేశారు.రాజ్యాంగే తర శక్తిగా అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న మోడీ,అమిత్ షా విధానాలను ఎండగట్టాలని డి.హరినాథ్ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బుగతా.బంగార్రావు,జిల్లా కార్యదర్శి తామాడ.సన్యాసిరావు,సీనియర్ నేత మద్దెల.మల్లేశ్వరరావు, రామారావు,దుష్యంత్,కైలాస్ వామపక్ష నేతలు పాల్గొన్నారు. అనంతరం సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ ఏ.ఐ.సీ.సీ టీ.యూ శ్రామిక భవనం ప్రారంభోత్సవం చేయటం జరిగింది.

## నీలాద్రి రావు పేటలో ఘనంగా భగీరథ జయంతి ఉత్సవాలు... పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా గండేపల్లి ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామంలో భగీరథ మహర్షి జయంతిని గ్రామ సగర పెద్దలు నక్క వెంకటేశులు (దొరయ్య) నక్క వెంకటేశ్వరరావు(అబ్బు) నక్క రవి, యడల వెంకన్న, నక్క రాంబాబు, జలతారపు శ్రీనివాస్ తదితర సంఘ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై నీలాద్రి రావు పేట సెంటర్లో ఉన్న భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ గంగను భూమికి తెచ్చిన మహర్షి భగీరధుడు అని ఆయన జయంతి సందర్భంగా వారిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగాను మనందరి ఆధ్వర్యంలో జగ్గంపేట నియోజకవర్గం వ్యాప్తంగా ఈ జయంతిని ఘనంగా నిర్వహించినట్లు ఎమ్మెల్యే నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, కందుల చిట్టిబాబు, జీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, కురుకూరి వీర వెంకట చౌదరి, చిట్యాల బాబ్జి, కందుల జమ్మి, ధార బల్ల సద్గురుమూర్తి, కురుకూరి రమేష్, సగర సంఘం నాయకులు పి బాలనాగు, నక్క కృష్ణ, తంగేళ్ల అప్పారావు, మాజీ ఉప సర్పంచ్ నక్క వెంకటేశు లు, జలతారపు కృష్ణ, మండల బీసీ సెల్ అధ్యక్షులు కారుకొండ శ్రీను, కట్టు అప్పారావు అధిక సంఖ్యలో సగరులు పాల్గొన్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్,డీజిల్,గ్యాస్ కృత్రిమ కొరతను తీర్చాలి...!!

సి.పి.ఐ (ఎం.ఎల్) బరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు డిమాండ్...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్,డీజిల్,గ్యాస్,కృతిమ కొరతను తీర్చాలి అని సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.నంద్యాల జిల్లా,నందికొట్కూరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ ముందు ఉన్న హెచ్.పీ హిందుస్థాన్ పెట్రోల్ ప్రైవేట్ లిమిటెడ్ పెట్రోల్ బంకును పరిశీలించడం జరిగింది అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా-ఇజ్రాయిల్-ఇరాన్ యుద్ధం కారణంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు పెట్రోల్,డీజిల్,గ్యాస్,నిత్యవసర వస్తువులను కృత్రిమ కొరతగా సృష్టించారు అన్నారు.యుద్ధము అమెరికా-ఇజ్రాయిల్ దేశాలకా లేక మన భారత దేశము-ఇరాన్ దేశాలకా ప్రజలపై మీకు నిజంగా చిత్త శుద్ధి ఉంటే ప్రజల ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన పరిపాలన చేయాలి అన్నారు.అంతేగాని పెట్రోల్,డీజిల్,గ్యాస్,నిత్యవసర వస్తువులను కృత్రిమ కొరత ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు చేయడం చాలా బాధాకరం అన్నారు.ఇకనైనా మీరు వంకర బుద్ధి మానుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిత్యవసర వస్తువులైన,పెట్రోల్ డీజిల్,గ్యాస్ సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు.లేని పక్షంలో ప్రజలందరూ తిరుగుబాటు చేసి ఉద్యమాలు చేయాల్సి వస్తుందని సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి కాటేపోగు.స్వామన్న,లింగాల.శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

అఖండ భూమి

శుక్రవారం 24-04-2026

# దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలేదు

రావిమానుపాలెం గిరిజనులు మంచినీటికి అవస్థలు

బోరు నిర్మించి ట్యాంక్ నిర్మించని అధికారులు

సామాజిక సేవకుడు "అర్జున్ రెడ్డి" మార్కెట్ కమిటీ చైర్మన్ "మచ్చలి మంగ తల్లి "

**కొయ్యూరు అల్లూరి జిల్లా ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలేని చందంగా గిరిజనుల పరిస్థితి తయారయిందని సామాజిక సేవకుడు అర్జున్ రెడ్డి, పాడేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చలి మంగ తల్లి అధికారులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మండలంలో వెలగల పాలెం పంచాయితీ పరిధిలోగల రావిమాని పాలెం గ్రామాన్ని ఇరువురు సందర్శించారు. అనంతరం అర్జున్ రెడ్డి,,మంగతల్లి మాట్లాడుతూగత 30 ఏళ్ల నుండి నివాసం ఉంటున్న ఆదివాసి గిరిజనులు మంచినీటి కొరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం పీఎం జన్మన్ పథకం లో



భాగంగా పి వి టి జి కోటాలో వాటర్ ట్యాంకు మంజూరు చేయడం జరిగిందన్నారు . కానీ సంబంధిత అధికారులు బోరు నిర్మాణం చేపట్టి నెలలు గడుస్తున్న నేటికీ మంచినీటి సౌకర్యం కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నాని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మంచినీటి సమస్యపై అధికారులుతో అనేకసార్లు మాట్లాడిన ఈ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా తయారైందని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత 30 ఏళ్ల నుండి మంచినీటి సదుపాయం లేకపోవడంతో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యను దృష్టిలో ఉంచుకొని బోరు నిర్మాణం చేపట్టినప్పటికీ ట్యాంకు నిర్మాణం చేపట్టలేదన్నారు దీంతో ఆదివాసీలు వేసవికాలంలో మంచినీళ్ల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ ఐటిడిపిఓ సంబంధిత మండల అధికారులు వెనువెంటనే స్పందించి మంచినీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేకుంటే ఈ సమస్యపై రావి మానుపాలెం ఆదివాసీలతో ఆందోళన చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

# రాజకీయ దురంధరుడు నాదెండ్ల భాస్కరరావు

నాదెండ్ల భాస్కరరావు మృతి తెలుగు రాజకీయాలకు తీరని లోటు

జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజీ నివాళి

**చిలకలూరిపేట ఏప్రిల్ 23(అఖండ భూమి న్యూస్):** మాజీముఖ్యమంత్రి, నాదెండ్ల భాస్కరరావు మరణం తెలుగు రాజకీయాలకు తీరని లోటని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజీ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని మంత్రి నాదెండ్ల మనోహర్ నివాసంలో ఉంచిన భాస్కరరావు పార్థివదేహాన్ని ఆయన సందర్శించి, పుష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పెంటేల బాలాజీ మాట్లాడుతూ.. నాదెండ్ల భాస్కరరావు తో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. భాస్కరరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక కీలక శకానికి ప్రతినిధి అని, ఆయనకున్న రాజకీయ చతురత, పరిపాలనా దక్షత అసాధారణమని కొనియాడారు.

**తెలుగు రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నాదెండ్ల ...**

తెలుగు రాజకీయాల్లో వచ్చిన పెనుమార్పుల్లో ఆయన పాత్ర మరువలేనిదని, ఎన్టీఆర్ తో కలిసి తెలుగుదేశం పార్టీ స్థాపనలోనూ, ఆ తర్వాతి పరిణామాల్లోనూ ఆయన చాటిన రాజకీయ చతురత అసాధారణమని పేర్కొన్నారు. పరిపాలనా అంశాలపై ఆయనకు ఉన్న పట్టు, బ్యూరోక్రసీని నడిపించే తీరు నేటి తరం రాజకీయ నాయకులకు ఒక పాఠ్యపుస్తకం లాంటిదని బాలాజీ అభిప్రాయపడ్డారు. పార్టీల కతీతంగా అందరినీ ఆత్మీయంగా పలకరించే గొప్ప వ్యక్తిత్వం ఆయనదని, యువ నాయకులకు ఆయన ఎప్పుడూ దిశానిర్దేశం చేసేవారని గుర్తు చేసుకున్నారు. భాస్కరరావు కుమారుడు, ప్రస్తుత ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. ఒక తరం రాజకీయాలకు దిక్సూచిగా ఉన్న భాస్కరరావు భౌతికంగా మన



మధ్య లేకపోయినా, ఆయన వేసిన అడుగుజాడలు, ఆయన చేసిన సంస్కరణలు తెలుగు రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెంటేల బాలాజీతో పాటు చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

# "రైతుల సబ్సడీ యూరియా ఇతర పరిశ్రమలకు వెళ్ళకూడదు : ఏ డీ ఏ ఎన్ మోహన రావు

**గుంటూరు ( ఎబి నెట్వర్క్ ) ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలంలోని పుల్లడుగుంట గ్రామంలో గల నందన్ పెట్రోకెమ్ లిమిటెడ్ (ప్రూరా) డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్ ప్లాంట్ పరిశ్రమని, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వ్యవసాయ అధికారిణి అదేశాల ప్రకారం, గుంటూరు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు మరియు వట్టిచెరుకూరు మండలం తాసిల్దార్ క్షమారాణి కలిసి ఈ యొక్క ప్రూరా డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్ ప్లాంట్ ని తనిఖీ చేయటం జరిగింది, ఈ తనికీలలో భాగంగా ముఖ్యంగా రైతులకు సంబంధించిన సబ్సిడీ యూరియాని డైవర్షన్ కాకుండా ఉండటానికి ఈ యొక్క జాయింట్ ఇన్స్పెక్షన్ చేయటం జరిగింది,ఈ రోజు ముఖ్యంగా ఈ కంపెనీలో ఈ ఎన్ పి ఎల్ కంపెనీలో బీఎస్ 6 మరియు బిఎస్ 4 వాహనాల్లో, పొల్యూషన్ తగ్గించడానికి వాడే 'యాడ్ బ్లూ 'తయారు చేయడం జరుగుతుంది, దీనికి ఈ కంపెనీ వారు డైరెక్ట్ గా బాంబే నుండి టెక్నికల్ గ్రేడ్ యూరియా (౧+ఖ) ను తెప్పించుకోవటం జరుగుతుంది, వీరు లోకల్ గా రైతులకు సంబంధించిన సబ్సిడీ యూరియాని వీరు వాడటం లేదు అని ఈ తనికీలలో తెలిసింది,ఈ తనికీలలో కంపెనీ వారి ౧+ఖ కి సంబంధించిన ఇన్వాయిస్ లను, రా మెటీరియల్ ను, ఫినిషెడ్ ప్రొడక్ట్ అయిన ాాణదీూఖజు (యాడెబ్లూ ) ను పరిశీలించటం జరిగింది, మరియు కంపెనీ వారి దగ్గర ఉన్న ౧+ఖ యూరియా శాంపిల్ ను ల్యాబ్ కి పంపించటం జరిగిందని తెలియ చేశారు, ఈ తనికీలలో ప్రూరా కంపెనీ వారు రైతులకు సంబంధించిన, సబ్సిడీజడ్ యూరియాని వాడుట లేదని తెలిపారు, ఈ తనికీలలో యన్. మోహన రావు,సహాయ వ్యవసాయ సంచాలకులు, గుంటూరు,మరియు వట్టిచెరుకూరు మండలం తహసీలధర్ క్షమా రాణి ఎ=ూ, ాాఖ సిబ్బంది, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు, ఇట్లు, ఏ డి ఏ, గుంటూరు. భూమిని రక్షించుకోవాలంటే సేంద్రియ సాగు అత్యవసరం: ఎన్ మోహన రావు గుంటూరు జిల్లా ప్రత్తిపాడు



మండలంలోని మండల వ్యవసాయాధికారిణి కార్యాలయం లో ధాత్రి మాత భాచావో ఆభయాన్ తగిన మోతదులో ఎరువులు వాడకం పై ప్రచార వారోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యన్. మోహన్ రావు గారు ాాణా, గుంటూరు వారు మరియు మండల వ్యవసాయాధికారి షైక్. సుగుణ బేగం పాలుగొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో యన్. మోహన్ రావు ాాణా, గుంటూరు వారు మాట్లాడుతూ 1)అధిక మోతాదులో రసాయన ఎరువులు, పురుగుమందులు వాడటం వల్ల మట్టిలోని సహజమైన బ్యాక్టీరియా మరియు వానపాములు నశిస్తున్నాయి. వీటిని తగ్గించి, భూమికి ప్రాణం పోయడమే దీని ముఖ్య ఉద్దేశ్యం.

2)భూమిని రక్షించుకోవాలంటే సేంద్రియ సాగు అత్యవసరం:

సేంద్రియ ఎరువులు: పశువుల ఎరువు, వర్మీ కంపోస్ట్ (వానపాముల ఎరువు), పచ్చిరొట్ట ఎరువులను వాడటం వల్ల భూమికి సహజమైన పోషకాలు అందుతాయి.

జీవామృతం: వ్యవసాయంలో "ధాత్రి"ని కాపాడటానికి జీవామృతం వంటి ద్రావణాలు మట్టిని సారవంతం చేసి, పంటకు అవసరమైన సూక్ష్మపోషకాలను అందిస్తాయి.

3)నీటి యాజమాన్యం **(Water Management)**

ధాత్రి మాతను కాపాడటంలో నీటి పొదుపు ఒక కీలక పాత్ర పోషిస్తుంది:

బిందు సేద్యం **(Drip Irrigation)**: నీటిని వృథా





చేయకుండా మొక్క మొదళ్ళకే అందించడం వల్ల భూగర్భ జలాలు సంరక్షించబడతాయి.

వర్షపు నీటి నిల్వ: పొలంలోనే ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌ల ద్వారా వర్షపు నీటిని భూమిలోకి పంపడం (+తీశీబఅఽుఫ్వతీ =వఽష్ఠుతీస్త్రవ) భూమాతకు మళ్ళీ జీవం పోయడం వంటిది.

4. సాగు పద్ధతుల్లో మార్పులు

పంట మార్పిడి **(Crop Rotation)**: ఒకే పంటను పదేపదే వేయడం వల్ల మట్టిలోని ఒకే రకమైన పోషకాలు తగ్గిపోతాయి. పంట మార్పిడి చేయడం వల్ల భూమి సారం పునరుద్ధరించబడుతుంది.

మిశ్రమ పంటలు: వివిధ రకాల పంటలను సాగు చేయడం వల్ల నేల కోతను అరికట్టవచ్చు మరియు నేల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

5. భూసార పరీక్షలు **(Soil Health Card)** రైతులు తమ భూమికి 'సాయిల్ హెల్త్ కార్డ్' తీసుకోవడం ముఖ్యం. మట్టిలో ఏయే పోషకాలు తక్కువగా ఉన్నాయో తెలుసుకుని, అవసరమైనంత మేరకే ఎరువులు వేయడం ద్వారా అనవసరమైన రసాయన భారంతో భూమిని కలుషితం కాకుండా కాపాడుకోవచ్చు అని తెలియజేయడం జరిగింది.

# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



**శ్రీశైలం ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణంకోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా సర్కారీసేవగాఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని



ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

## డాక్టర్ చల్లా ఆధ్వర్యంలో ఆలమూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ కి చల్లా నానాజీ రూ. 5 వేలు విరాళం



**ఆలమూరు,ఏప్రియల్ 23(అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం ఆలమూరు ఎర్రకాలనీ-2లో జరగబోయే ఆలమూరు ప్రీమియర్ లీగ్(ఏపిఎల్) క్రికెట్ టోర్నమెంట్ కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో చల్లా సోదరుడు షటిల్ ప్లేయర్ చల్లా నానాజీ రూ.5 వేలు విరాళం ఏపిఎల్ టోర్నమెంట్ నిర్వాహకులైన యంగ్ క్రికెటర్స్ కి అందజేసారు. ఈ సందర్భంగా చల్లా నానాజీ మాట్లాడుతూ ఇలాంటి టోర్నమెంట్లో బాగా రాణించి రాష్ట్రస్థాయిలోను, ఐపీఎల్ టోర్నమెంట్ లోను ఆటలాడే స్థాయికి ఎదగాలని ఆలమూరు యంగ్ క్రికెటర్స్ కి ఆశీస్సులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎలుగుబంట్ల సాయిబాబు,చల్లా సుధీర్ కుమార్,డిపి రావు,యంగ్ క్రికెటర్స్ టీమ్ లంకే వీరపండు,లంకే ధనరాజు, చల్లా వెంకటేష్, లంకే వెంకన్న, తులసి నాగార్జున, దాసరి అజయ్, బి సాయికృష్ణ, టేకి శివ, వంశీ, లక్ష్మణ్, తులసి జాన్, వై బాలు, చిన్నం కరుణ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ ముగింపు వార్షికోత్సవం: పల్లపట్ల ఐ సి డి ఎస్ పల్లపట్ల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు







**రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. నిజాంపట్నం ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** ఐసిడిఎస్ (ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్) వల్లపట్ల ప్రాజెక్టు పల్లపట్ల కార్యాలయంలో ఈరోజు పోషణ పక్వాడ ముగింపు వార్షికోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ ఆ స్టాంపు శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ విచ్చేసినారు. కార్యక్రమంలో మాట్లాడుతూ శివప్రసాద్ ప్రతి ఒక్కరికి అంగన్వాడి సేవలు అందేటట్లు చూడాలని, పౌష్టిక ఆహారం పట్ల లబ్ధిదారులకు సమగ్ర అవగాహన కల్పించాలని కోరారు. పిల్లలను టీవీలు, మొబైల్స్‌కు దూరంగా ఉంచి, ఆటల ఆధారిత విద్యను ప్రోత్సహించాలని కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ప్రదర్శించిన సేవలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, వారిని అభినందించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్, సూపర్‌వైజర్లు, అంగన్వాడి టీచర్లు, లబ్ధిదారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. భవిష్యత్తులో డిజిటల్ ట్రాకింగ్, ఆహార సురక్షితత పరిశీలనలను మరింత బలోపేతం చేస్తామని ఐసిడిఎస్ అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో పోషణ, శిశు సంక్షేమంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు.

## ప్రజలకు శుద్ధి జలాలు అందించడమే లక్ష్యం....!! నంద్యాల ఎం.పీ డాక్టర్,బైరెడ్డి.శబరి....!!



**నందికొట్కూరు ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల పార్లమెంట్ పరిధిలోఉన్న బడుగు బలహీన వర్గాల కాలనీలలోని ప్రజలకు,పాఠశాలల విద్యార్థులకు శుద్ధి చేసిన వాటర్ అందించేందుకు కృషి చేస్తున్నానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీ.డీ.పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్,బైరెడ్డి.శబరి అన్నారు.గురువారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం మిడ్తూరు మండలం తలముడిపి గ్రామంలోఎం.పీ నిధులతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ఎం.పీ డాక్టర్,బైరెడ్డి.శబరి ప్రారంభించారు.గ్రామాల ప్రజలు కూడా ఎం.పీ నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ల నిర్వాహణ,వాటి చుట్టూ మురుగునీరు నిల్వ ఉండకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని,తాగునీరు వృధా చేయవద్దని నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి కోరారు.అనంతరం తలముడిపి గ్రామంలోని ఉమా సహిత జటేశ్వర స్వామి వార్ల ధ్వజ స్థంభం ప్రతిష్ట పూజ కార్యక్రమంలో నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి పాల్గొని,హోమం,అభిషేకం అనంతరం దర్శనం చేసుకున్నారు.గ్రామ టీ.డీ.పీ నాయకులు సీతారామిరెడ్డి,కాతా.అంకిరెడ్డి, స్వామిరెడ్డిలు గ్రామంలో నంద్యాల ఎం.పీ డాక్టర్,బైరెడ్డి.శబరికి ఘన స్వాగతం పలికారు.మిడ్తూరు మండలం వీపనగండ్ల గ్రామంలో గురువారం నాభిశిలా ప్రతిష్ట (బొడ్రాయి) మహోత్సవంలో ఎం.పీ డాక్టర్,బైరెడ్డి.శబరి పాల్గొని బొడ్రాయికి విశేష పూజలు చేసి దర్శనం చేసుకున్నారు.వీపనగండ్ల గ్రామంలో కూడా నంద్యాల ఎం.పీ డాక్టర్,బైరెడ్డి.శబరికి అపూర్వ స్వాగతం పలికి సన్మానం చేశారు.గ్రామ టీ.డీ.పీ నాయకులు తిమ్మారెడ్డి,పుల్లారెడ్డిలు,టీ.డీ.పీ సీనియర్ నాయకులు,మాజీ జడ్పీటీసీ నాగేశ్వరావు,సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ మహేష్ నాయుడు,గుణశేఖర్ రెడ్డి,రఘురామిరెడ్డి,స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

కౌలు రైతు సంఘం నాయకుడు యూసుఫ్ భాష





**దేవనకొండ ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** కౌలు రైతులకు వెంటనే ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా రైతాంగానికి ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు కౌలు రైతులకు అమలు చేయాలని కౌలు రైతు సంఘం మండల నాయకులు యూసుఫ్ బాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు... ఈ మేరకు గురువారం నాడు పత్రిక ప్రకటన చేస్తూ కౌలు రైతుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపుతోందని కౌలు రైతును ఆదుకునేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేశారు.. కౌలు రైతులు గుర్తింపు కార్డు ద్వారా వివిధ సంక్షేమ పథకాల అర్హులు అవుతారని కావున గుర్తింపు కార్డులు వెంటనే అర్హులైన వారందరికీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు అన్నదాత సుఖీభవ ,పంట నష్ట పరిహారం, బ్యాంకుల్లో రుణాలు పంటల బీమా తదితర సంక్షేమ పథకాలు కౌలు రైతులకు అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## టిడిపి యువనేత స్వర్గీయ గళ్ళ నాగరాజు (బాబి) 29వ జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహణ





**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం సీతారామపురం గ్రామానికి చెందిన టిడిపి యువనేత స్వర్గీయ గళ్ళ నాగరాజు (బాబి) 29 వ జయంతి వేడుకలు బాబి సోదరుడు గళ్ళ అప్పలరాజు ఆధ్వర్యంలో బంధువులు, స్నేహితులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ లో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం ఉచితంగా పేదలకు అందించారు. జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా అందరి అభిమాన యువనేత, నా ఆప్తమిత్రుడు గ నాగరాజు (బాబి) 29వ జయంతి వేడుకలు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని అదేవిధంగా ప్రతి సంవత్సరం ఉచిత ఆరోగ్య శిబిరాలు, రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ, ఉచిత అన్నదానం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మా మిత్రుడు మా మధ్య లేకపోయిన ఆయన ను తలుచుకుంటూ ఎన్నో మంచి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గళ్ళ వీర్రాజు, గళ్ళ అప్పలరాజు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ప్రణీత్, గుడివాడ సత్తిబాబు, అడపా శ్రీను, పిల్లా పెద్దిరాజు, గుడివాడ రమణ, అడపా చల్లా రావు, పిల్లా పండు, గళ్ళ సూర్య, శెట్టిపిల్లి అప్పారావు, అధిక సంఖ్యలో బాబి స్నేహితులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం శిక్షణా కార్యక్రమం నిర్వహణ



**ఎర్రగొండపాలెం,ఆర్ సి ఇంచార్జ్ ) ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలో మండల వ్యవసాయ అధికారి కే నీరజ అధ్యక్షతన వ్యవసాయ శాఖ సిబ్బందిమరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది(ఏపీసీఎన్ ఎఫ్)కి క్షేత్ర స్థాయిలో రెండు రోజుల ప్రకృతి వ్యవసాయ శిక్షణా కార్యక్రమం నిర్వహహించారు.ఈ సందర్భంగా నీరజ మాట్లాడుతూ ఈ శిక్షణ యొక్క ప్రధాన ఉదేశ్యం రసాయన రహిత సాగుపై క్షేత్ర స్థాయి సిబ్బందికి అవగాహన కల్పించి తద్వారా రైతులను ప్రకృతి సాగు వైపు మళ్లించే చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి తెలిపారు.ప్రస్తుత కాలంలో రసాయన ఎరువులు,పురుగుల మందుల వాడకం వల్ల భూసారం తగ్గడమే కాకుండా మానవాళి ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావం పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బందికి క్షేత్ర స్థాయిలో జీవామృతం,ఘనజీవామృతం తయారీ విధానం మరియు వాటి ఉపయోగాలు తెలియచేశారు.?బీజామృతం తో విత్తన శుద్ధి చెయ్యడం వలన మొలక సామర్థ్యాన్ని పెరగడం తో పాటు నేల ద్వారా సంక్రమించే తెగుళ్లను అరికట్టవచ్చని,వేప కషాయం, బ్రహ్మాస్త్రం వంటి వాటిని పిచికారీ చేయడం వలన చీడపీడల నివారణ తో పాటు పురుగుమందుల ఖర్చు తగ్గించుకోవచ్చని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించడానికి ప్రకృతి వ్యవసాయం ఒక్కటే మార్గమని,వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు ఏపీసీఎన్ ఎఫ్ సిబ్బంది కలిసి గ్రామ స్థాయిలో ప్రతి రైతును ?ప్రకృతి వ్యవసాయం చేసే విధం గా మార్పు తీసుకురావాలని కోరారు.ప్రకృతి వ్యవసాయశీ ద్వారా పండించే పంటకు మార్కెటింగ్ సదుపాయం కల్పించేందుకు ప్రభుత్వం,సంస్థ తరపున కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల వ్యవసాయ సిబ్బంది మరియు ఏపీసీఎన్ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సిబ్బందికి తీపి కబురు

బిరూ.కోటి వరకు ప్రమాద బీమా వర్తింపు..

వేతన బకాయిల కింద రూ.78కోట్లు విడుదల.



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్);** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. రాష్ట్రంలోని 3,700మంది సిబ్బందికి రూ.కోటి వరకు ఉచిత వ్యక్తిగత ప్రమాద బీమా సౌకర్యం కల్పించనుంది. కార్పొరేట్ శాలరీ ప్యాకేజీ పథకం కింద ఎస్‌బీఐ బ్యాంకుతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ఉద్యోగి జీతం ఆధారంగా రూ.40లక్షల నుంచి రూ.కోటి వరకు ఈ బీమా వర్తింపచేయనున్నారు. ప్రమాద బీమా కోసం అటు ఉద్యోగులు, ఇటు ప్రభుత్వం ఎటువంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు సంబంధించి రాష్ట్రంలోని 11,760 మంది ఉపాది హామీ సిబ్బంది జీతాలు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.78కోట్లు విడుదల చేసింది. మరోవైపు ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న కూలీల వేతన బకాయిలను చెల్లించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఫిబ్రవరి 10నుంచి మార్చి 31వరకు ఉన్న రూ.383కోట్ల వేతన బకాయిలను చెల్లించేందుకుగాను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీచేసింది. వారం రోజుల్లోగా కూలీల ఖాతాల్లోకి నేరుగా జమ అవుతాయి. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 20 ఏళ్లుగా పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయ?సగా(ఎఫ్టీఈ)లుగా గుర్తించాలని, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.రాజిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ దివ్యకు ఈ మేరకు వినతిపత్రం ఇచ్చారు.

## దోమకొండలో రూ.10 లక్షలసీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని ఎన్ఆర్ఈజీఎస్ (ఉపాధి హామీ పథకం) నిధులతో రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ ఐరిని నరసయ్య పనులను ప్రారంభించారు. ఈ పనులకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సహకారంతో ప్రత్యేక నిధులు కేటాయించినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారంగా ఈ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని స్థానిక నాయకులు తెలిపారు. ఈ రహదారి నిర్మాణం పూర్తి చేసిన తర్వాత గ్రామంలో రాకపోకలు సులభతరం కావడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగనున్నాయి. ఈ ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్ కార్యక్రమంలో తీగల తిరుమల గౌడ్, నల్లపు శ్రీనివాస్,అబ్రబోయిన రాజేందర్, సీతారాం మధు ముదిరాజ్, కదిరే గోపాల్ రెడ్డి, రావులపల్లి నర్సారెడ్డి, పాలకుర్తి శేఖర్, ఐరేనీ రాజేందర్, గోసానిపల్లి నరసింహులు ,స్నేహితుల మల్లేష్ యాదవ్, బట్టి రాములు, షమ్మీ,నయీమ్, కూర సంతోష్, బొబ్బసాని శంకర్, ఐరన్ శంకర్, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నిజం చేయడమే సర్కారు లక్ష్యం

టి పి సి సి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్);** పేదల సొంతింటి కల నిజం చేయడమే రేవంత్ రెడ్డి సర్కారు లక్ష్మణ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. కామారెడ్డి పట్టణ కేంద్రంలోని గుమస్తా కాలనీ 19వ వార్డులోని నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ద్వారా నిరుపేదలకు అండగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందున్నారు. సొంత స్థలం లేని వారికి ఇల్లా నిర్మాణం కోసం త్వరలో ప్రభుత్వము ఒక ప్రకటన చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో, జిల్లా ఉపాధ్యక్షులు, పంపరి లక్ష్మణ్, మున్సిపల్ కౌన్సిలర్లు, గడ్డమీది మహేష్, క్రీడా అధ్యక్షులు నర్సాగౌడ్, మాజీ కౌన్సిలర్లు, పంపరి శ్రీనివాస్, సలీం, పిడుగు సాయిబాబా,మామిళ్ళ రమేష్, రవీందర్ గౌడ్, కోటేశ్వర్, మెహర్ బాబా గౌడ్, రాజశేఖర్, బండారి శ్రీకాంత్,బల్ల శ్రీనివాస్, పండు శ్రీకాంత్, రాహుల్ పాల్గొన్నారు.

## చండూరులో వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం...!



**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా చండూరు వ్యవసాయ కమిటీ పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ మాట్లాడుతూ...ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలను రైతులకు అందేలా చూడాలని ఆదేశించారు గత సంవత్సరం 2025బి2026 చర్చించి 2026బి2027 బడ్జెట్ ప్రణాళిక లు తీర్మానం చేయడం జరిగింది, మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో మార్కెట్ కమిటీ ఆఫీస్ కు ఒక కోటి ఇరవై ఐదు లక్షల రూపాయలతో సాంక్షన్ చేయడం జరిగింది,మునుగోడులో సబ్ మార్కెట్ ప్రహరిగోడ నిర్మాణానికి 35 లక్షలతో పనులు ప్రారంభించుకుంటాం,అని తీర్మానం చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకట్ రెడ్డి,డైరెక్టర్లు, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ఇది బాధ్యతగల తలిదండ్రుల విజయం

ప్రైవేట్ బుక్స్ కొనాలని ప్రైవేట్ స్కూళ్ల ఒత్తిడి...

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదుల వెల్లువ రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్ హెచ్ ఆర్ సి నోటీసులు అందజేసింది. జాతీయ స్కూల్ బ్యాగ్ విధానం ప్రకారం.. చర్యలు తీసుకోవాలని ఆదేశాలు పంపింది. ప్రైవేట్ స్కూళ్లపై నివేదిక అందించాలని ఆదేశం జారీ చేసింది. ఏ ప్రైవేట్ పాఠశాలల పుస్తకాల మాఫియాపై నాజర్ పెట్టింది. ప్రైవేట్ పాఠశాలలు కమీషన్ల కోసం అధిక ధరల పుస్తకాలను తల్లిదండ్రులపై రుద్దడంపై ఎన్ హెచ్ ఆర్ సి తీవ్రంగా స్పందించింది. ఇది విద్యా హక్కు చట్టం (ఆర్ టి ఈ) మానవ హక్కుల ఉల్లంఘనగా పరిగణిస్తూ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది.

ముఖ్యమైన మార్గదర్శకాలు (స్కూల్ బ్యాగ్ 020):

ఏ పుస్తకాల ఎంపిక: ప్రాథమిక తరగతులకు కేవలం ఎన్సీఈఆర్టీ/ఎస్ సి ఈ ఆర్ టి పుస్తకాలను మాత్రమే వాడాలి. అదనపు ప్రైవేట్ పుస్తకాలను బలవంతం చేయకూడదు.




బ్యాగ్ బరువు: విద్యార్థి బరువులో 10% కంటే మించకూడదు.

హోం వర్క్: 2వ తరగతి వరకు విద్యార్థులకు హోం వర్క్ ఇవ్వడం నిషేధం.

ఏ ప్రైవేట్ స్కూళ్లపై ఉన్న ప్రధాన ఆరోపణలు:

నిర్ణీత దుకాణాల్లోనే వేల రూపాయల విలువైన పుస్తకాలు, యూనిఫాంలు కొనాలని ఒత్తిడి చేయడం జరుగుతుందన్నారు.

ప్రభుత్వ పుస్తకాల కంటే 3-4 రెట్లు అధిక ధరలు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం వేయడం. జరుగుతుందన్నారు.

ఏ తల్లిదండ్రులు ఏం చేయాలి?...

మీ పాఠశాలలో ఇలాంటి ఒత్తిడి ఎదురైతే వెంటనే ఫిర్యాదు చేయండి:

జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్ ఆర్ సి):

**Email: covdnhrc@nic.in**

**Helpline:** 14433

**Website: hrcnet.nic.in**

ఏ స్థానిక అధికారులు: మీ ప్రాంతంలోని ఎంఈఓ, డిఇఓ లేదా జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చు అన్నారు.

-గమనిక: నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలల గుర్తింపును రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంది. మీ హక్కులను కాపాడుకోండి!

# నెల్లిబండ శ్రీ లింగమంతుల స్వామి దేవస్థాన నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం...!

ముఖ్య అతిథులుగా హాజరైన ప్రభుత్వ విప్ వేముల వీరేశం, డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత

దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : పున్న కైలాష్ నేత

**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ నకిరేకల్ ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** నకిరేకల్ నియోజకవర్గం, నకిరేకల్ మండలం పరిధిలోని నెల్లిబండ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లింగమంతుల స్వామి దేవస్థాన నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం అత్యంత వైభవంగా జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మరియు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు (డీసీసీ) పున్న కైలాష్ నేత హాజరయ్యారు,ఘనంగా ప్రమాణ స్వీకారం ముందుగా ఆలయానికి చేరుకున్న అతిథులకు ఆలయ అర్చకులు, గ్రామస్తులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు..అనంతరం నూతనంగా ఎన్నికైన పాలకమండలి సభ్యులతో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు..ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మరియు డీసీసీ అధ్యక్షులు ప్రత్యేక పూజలు నిర్వహించారు..అభివృద్ధికి ప్రాధాన్యం ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ..నియోజకవర్గంలోని ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు..నెల్లిబండ లింగమంతుల స్వామి దేవాలయం ఎంతో ప్రసిద్ధి గాంచిందని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు..నూతన పాలకమండలి సభ్యులు సమన్వయంతో పనిచేసి ఆలయ ఖ్యాతిని మరింత పెంచాలని ఆయన సూచించారు,డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ..గ్రామాల్లోని దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని, నూతన కమిటీ సభ్యులు సేవాభావంతో బాధ్యతలు నిర్వహించాలని కోరారు,ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత-శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ రాఘవులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు..ప్రమాణ స్వీకారం అనంతరం నూతన కమిటీ సభ్యులను అతిథులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు...







## కలెక్టరేట్‌లో ఘనంగా మహర్షి భగీరథ జయంతి వేడుకలు

భగీరథుని కృషి స్ఫూర్తిదాయకం: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి: జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం మహర్షి భగీరథ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై మహర్షి భగీరథ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ " మహర్షి భగీరథుడు తన పట్టుదల, అకుంఠిత దీక్షతో గంగానదిని భువికి తెచ్చి లోక కల్యాణం చేశారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఆయన కృషి నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం" అని కొనియాడారు. "భగీరథుని వలె మనమందరం సమాజ హితం కోసం నిస్వార్థంగా పనిచేయాలి. ముఖ్యంగా ప్రభుత్వ అధికారులు, సిబ్బంది భగీరథుని ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. జల సంరక్షణ, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ విషయాల్లో భగీరథుని స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. సగర పుత్రులకు ముక్తిని కలిగించడం కోసం తరతరాలుగా చేసిన తపస్సును కొనసాగించి విజయం సాధించిన భగీరథుని సంకల్పం అందరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్,ా జూదీ మధు మోహన్ . జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జయరాజ్, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి చక్రధర్ , పవన్, సునీత, అశ్వక్, జీవన్,శాంతయ్య తదితరులు, జిల్లా అధికారులు , పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వీపనగండ్ల గ్రామంలో శ్రీ నాభిశిలా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త.జయసూర్య...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు నియోజకవర్గం మిడ్తూరు మండలం వీపనగండ్ల గ్రామంలో శ్రీ నాభిశిలా ప్రతిష్ఠా మహోత్సవ ప్రత్యేక పూజల్లో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధి సీ.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా వీపనగండ్ల గ్రామానికి చెందిన షేక్.కైరుంన్ బికి రూ.21541/-మంజూరైన చెక్కును నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కూటమి నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మండల కన్వీనర్ మాండ్ర.సురేంద్రనాథ్ రెడ్డి మిడ్తూరు మండల కన్వీనర్ ఖాతా.రమేష్ రెడ్డి,వీపనగండ్ల గ్రామ నాయకులు మనోహర్ రెడ్డి,మండల నాయకులు గ్రామ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొనడం జరిగింది.

## "శ్రీ భగీరథ మహర్షి జయంతి" వేడుకలు



**పత్తికొండ ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** శ్రీ భగీరథ మహర్షి జయంతి వే డుకలను పత్తికొండలో సగరులు/ఉప్ప రులు ఘనంగా నిర్వహించారు.గురు వారం పత్తికొండ పట్టణంలోని ఉప్పరక ట్ట దగ్గర శ్రీ భగీరథ మహర్షి చిత్రపటానికి సగర/ఉప్పర సంఘం నాయకులు,కుల స్తులు పూలమాలలువేసి నివాళుల ర్పించారు.అనంతరం పట్టణ పురవీధు ల గుండా పాత బస్టాండ్ అంబేద్కర్ స ర్కిల్ వరకు భారీ ర్యాలీ చేశారు.ఈ సం దర్భంగా పత్తికొండ తాలూకా అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎస్.యు.వెంకటేశ్వర్లు, ఉప్పర బాలప్ప మాట్లాడుతూ.భూమి నుండి దివికి గంగను తీసుకువచ్చిన మహర్షి శ్రీ భగీరథ మహర్షి అని, అలాం టి గొప్ప మహర్షి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యా ప్తంగా ఘనంగా నిర్వహించుకోవడం చా లా సంతోషంగా ఉందన్నారు.రాష్ట్రంలో సగరులు/ఉప్పరులు ఏకమై విద్య, వై ద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించా లని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ స్పందిం చి సగర కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రు ణాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్ర మంలో సగర/ ఉప్పర సంఘం గౌరవ అ ధ్యక్షులు టీచర్ నరసింహమూర్తి,ట్రెజర ర్ నరసింహమూర్తి,సభ్యులు పెద్ద సంక న్న,రవి,వరలక్ష్మీ,నాగరాజు,నర్సింహు లు,హరీష్,నాగేష్,ప్రసాద్,వెంకటేశ్వర్లు, వీరాంజి,పెద్దయ్య,తిమ్మప్ప,నాగేష్, నా గరాజు,మల్లీ,మద్దిలేటి,బాలరాజు,నా రాయణ,నాగేంద్ర,కులస్తులు పెద్ద ఎత్తు న పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు

కొండు బానే ష్,సిపిఐ తాండూర్,మండల కార్యదర్శి,

**బెల్లంపల్లి ఏప్రిల్ 23(అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్టీసీ)కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రోజురోజుకీ ఆర్టీసీ కార్మికుల సమస్యలు తీవ్రమవుతున్న నేపథ్యంలో,వారి పరిస్థితిలోని ప్రజలకు అలాగే ప్రభుత్వానికి తెలియజేయడం అత్యవసరమైంది,ఆర్టీసీ కార్మికులు రాష్ట్ర ప్రజలకు నిరంతర సేవలు అందిస్తూ,గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు రవాణా సదుపాయాలను కల్పిస్తూ కీలక వర్గం అయితే,వారి సేవలకు తగిన గుర్తింపు, భద్రత సౌకర్యాలు అందడంలేదు చాలామంది ఉద్యోగులకు జీతాలు ఆలస్యంగా చెల్లించడం,పెండింగులు పేరుకుపోవడం,ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో పోలిస్తే తక్కువ వేతనాలు ఇవ్వడం వంటి సమస్యలు ఉన్నాయి. పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకుని జీతాలను సవరించాల్సిన అవసరం ఉందని,కాంట్రాక్టు మరియుఔట్ సోర్సింగ్ విధానాలు పెరగడం వల్ల శాశ్వత ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయని,డ్రైవర్లు, కండక్టర్లు రోజుకు ఎక్కువ గంటలు పని చేయాల్సి వస్తోంది,సరైన విశ్రాంతి లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు మరియు రోడ్డు ప్రమాదాల అవకాశాలు పెరుగుతున్నాయని,అదేవిధంగా పెన్షన్, వైద్య సేవలు,బీమా వంటి ప్రాథమిక సదుపాయాలు సరైన విధంగా అందడం లేదు, ఉద్యోగులు రిటైర్మెంట్ తర్వాత ఆర్థిక భద్రత లేక ఇబ్బందులు పడుతున్నారని,ఆర్టీసీ పై భారీ అప్పులు ఉండటం,సంస్థను బలహీన పరుస్తున్నాయని అయితే,ఈ భారాన్ని ఉద్యోగులపై మోపడం అన్యాయమని, ప్రైవేట్ సంస్థలకు రూట్లు ఇవ్వడం, సేవలను ఔట్ సోర్స్ చేయడం వంటి చర్యలు ఆర్టీసీ భవిష్యత్తుపై అనిశ్చి తిని




పెంచుతున్నాయి,ఇది ప్రజా రవాణా వ్యవస్థను బలహీనపరిచే ప్రమాదం ఉంది, కరోనా వంటి సంక్షోభ కాలాల్లో కూడా సేవలు అందించిన ఆర్టీసీ కార్మికులకు తగిన గౌరవం,ప్రోత్సాహం ఇవ్వబడలేదని,జీతాల పెండింగులను వెంటనే చెల్లించడం ఉద్యోగ భద్రతను హామీ ఇవ్వడం కాంట్రాక్టు విధానాలను మెరుగుపరచడం,ప్రభుత్వంలో విలీనం, ఆర్టీసీకి తగిన ఆర్థిక మద్దతు ఇవ్వడం ప్రైవేట్ కారణ విధానాలను నిలిపివేయడం వంటివి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమస్యలను శాంతియుతంగా పరిష్కరించాలని ఆయన అన్నారు...



## రాంబిల్లిలో రూ. 5,400 కోట్ల భారీ పెట్టుబడులతో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ కంపెనీ శంకుస్థాపన

**ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు. హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రి గారికి ఘనస్వాగతం పలికిన చింతకాయల విజయ్, చింతకాయల రాజేష్.సీఎం చంద్రబాబుకు సాదర స్వాగతం పలికిన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్.ముఖ్యమంత్రి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్. ఉత్తరాంధ్ర పారిశ్రామికాభివృద్ధిలో రెన్యూ ఎనర్జీ ప్రాజెక్ట్ ఒక కీలక మైలురాయి. భారీ పెట్టుబడులు, వేలాది మందికి ఉపాధి అవకాశాలే లక్ష్యంగా అడుగులు వేస్తున్న ప్రభుత్వం.

# జగన్ మోహన్ రెడ్డి దళిత ద్రోహి... జగ్గంపేట దళిత సంఘాల భగ్గు

**సాక్షులను బెదిరిస్తున్న ఎమ్మెల్సీ అనంతబాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** దళిత డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసు వ్యవహారం మరోసారి తీవ్ర దుమారం రేపుతోంది. ప్రధాన నిందితుడైన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు సాక్షులను తీవ్రస్థాయిలో భయభ్రాంతులకు గురిచేయడాన్ని నిరసిస్తూ జగ్గంపేటలో దళిత సంఘాలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కదం తొక్కారు. అంబేద్కర్ నగర్ నుండి ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వచ్చి విగ్రహం ఎదురుగా ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు "జగన్ మోహన్ రెడ్డి దళిత ద్రోహి" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దళితుడిని చంపిన హంతకులకు జగన్ అడుగడుగునా కొమ్ముకాస్తున్నారనిమండిపడ్డారు.ఈ సందర్భంగా టిడిపి ఎస్సీ సెల్ జగంపేట మండల అధ్యక్షులు సాంబత్తుల చంద్రశేఖర్ మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "గత ఐదేళ్లలో జగన్ మోహన్ రెడ్డి దళితుల రక్తం పీల్చుకు తాగాడు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం దళితులు కావాలి, కానీ మా ప్రాణాలు







తీసిన హంతకులకు మాత్రం రెడ్ కార్పెట్ పరుస్తారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని దారుణంగా కొట్టి చంపి, మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన అనంతబాబుతో జగన్ చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నారు. దళితుల పట్ల జగన్ రెడ్డికి ఉన్న కపట ప్రేమకు, ఆయన దళిత ద్రోహి అనడానికి ఇదే నిదర్శనం," అని మండిపడ్డారు. "సాక్ష్యాలను తారుమారు చేయడం వైసీపీ నేతలకు వెన్నతో పెట్టిన విద్య. సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినా వీరికి బుద్ధి రాలేదు. కాకినాడ మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సాక్షులకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున అడ్వాన్స్ ఇచ్చి మొత్తం 3 లక్షలు డబ్బు ఆశ చూపడం, తమకు అనుకూలంగా సాక్ష్యం చెప్పకపోతే చంపేస్తామని బెదిరించడం వారి అహంకారానికి నిదర్శనం. కూటమి ప్రభుత్వంలో సిట్ దర్యాప్తులో సుబ్రహ్మణ్యం శరీరంపై 31 గాయాలు ఉన్నాయని, గత ప్రభుత్వంలో పోలీసులతో కుమ్మక్కై సీసీటీవీ ఫుటేజీలు మాయం చేశారని వాస్తవాలు వెలుగులోకి రావడంతో వైసీపీ నేతల్లో వణుకు పుట్టింది. అందుకే సాక్షులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు" అని నేతలు ఆరోపించారు. అనంతబాబును అతను భార్యను వెంటనే అరెస్టు చేసి రిమాండ్కు తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల కిషోర్, కందరాడ చంద్ర రావు, బత్తుల స్వామి, తుమ్మల సన్నీ, బంటు బుచ్చిబాబు, కొప్పుల భాగ్యరాజు, సింగర్ల నూకరాజు, వారా వినయ్, నూతాటి జయబాబు, గాలి వెంకటరమణ, బాలరాజు, అధిక సంఖ్యలో దళిత నాయకులు పాల్గొన్నారు.

# భక్తుల సదుపాయాలపై కార్య నిర్వహణ అధికారి యం శ్రీనివాసులు సమీక్ష





**శ్రీశైలం ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** భక్తుల సదుపాయాలు పూర్తిస్థాయిలో ఉండాలిమెరుగైన సౌకర్యాలపట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరంభక్తుల సంతృప్తి మరింత పెరిగే విధంగా సౌకర్యాలను మెరుగుపరచాలి యం. శ్రీనివాసులు , కార్యనిర్వహణాధికారి క్షేత్రాన్ని సందర్శించే భక్తులు దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాల పట్ల పూర్తిస్థాయిలో సంతృప్తి చెందే విధంగా ఆయా ఏర్పాట్లు ఉండాలని కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు ఆదేశించారు. కార్యనిర్వహణాధికారి సౌకర్యాల కల్పన పట్ల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. దేవస్థానం అన్ని శాఖల అధికారులు, అన్ని విభాగాల పర్యవేక్షకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెరుగైన సౌకర్యాల కల్పననే దేవస్థానం లక్ష్యమని అన్నారు. దర్శనం ఏర్పాట్లు, మంచినీటి సదుపాయం, అన్నప్రసాదవితరణ, ఉచిత ప్రసాదవితరణ, పారిశుద్ధ్య నిర్వహణ, శౌచాలయాల నిర్వహణ వంటి మౌలిక వసతుల కల్పనపై భక్తుల నుంచి 90శాతం సానుకూలత స్పందనే లక్ష్యంగా పనిచేయాలని అన్ని విభాగాలను అదేశించారు.వేసవితీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తులకు అసౌకర్యం కలగకుండా వుండేందుకు క్షేత్రపరిధిలో మరిన్నిచోట్ల చలువపందిర్లు, పైప్‌పెండాల్స్ వేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్క సిబ్బంది కూడా భక్తులతో మమేకమై సౌకర్యాల కల్పనపట్ల శ్రద్ధవహించాలన్నారు. సిబ్బంది అందరు కూడా భక్తులతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. ముఖ్యంగా కౌంటర్లలో పనిచేసే సిబ్బంది భక్తులు అడిగే సమాచారాన్ని ఓపికతో తెలియజెప్పాలన్నారు. పెరుగుతున్న ఎండతీవ్రత కారణంగా భక్తులకు మంచినీటిని కల్పించేందుకు క్షేత్రపరిధిలోని ప్రధాన కూడళ్ళలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. ఈ చలి వేంద్రాలలో మంచినీటితో పాటు భక్తులకు ఉచితంగా మజ్జిగను కూడా అందించాలన్నారు. అన్నప్రసాదాలు మరింత రుచికరంగాను మరియు కాలాతీతం కాకుండా తయారు చేయించాలని అన్నప్రసాదవితరణ విభాగాన్ని ఆదేశించారు. భక్తుల నుంచి పూర్తిస్థాయి సంతృప్తి వచ్చేవిధంగా అధికారులందరు కూడా క్షేత్రస్థాయిలో ఆయా ఏర్పాట్లను నిరంతర పర్యవేక్షణ చేస్తుండాలన్నారు. ఎప్పటికప్పుడు ఏర్పాట్లను మెరుగుపరుస్తుండాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీకార్యనిర్వహణాధికారిణి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, సహాయ కార్యనిర్వహణాధికారులు, సంపాదకులు, ప్రజాసంబంధాల అధికారి, అన్నివిభాగాల పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లుపై బీజేపీ తప్పుడు ప్రచారం మానుకోవాలి

**-ఎంపీ పురంధరేశ్వరిపై కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం**

**రాజమహేంద్రవరం: ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** దేశంలో మహిళల సాధికారతకు కృషిచేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, వారిని దృష్టిలో పెట్టుకుని మహిళలకు రిజర్వేషన్ కల్పించడానికి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎల్లప్పుడూ అనుకూలంగానే ఉంటారని కాంగ్రెస్ రాజమండ్రి అర్బన్ జిల్లా అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు సాకుతో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగంలోని 131వ రాజ్యాంగ అధికరణానికి సవరణ చేసి డిలిమిటేషన్ బిల్లును ఆమోదింపచేయడానికి కుట్రలు పన్నిందని ఆరోపించారు. అందుకే పార్లమెంట్‌లో ఇండి కూటమి ఎంపీలు ఆ బిల్లుకి వ్యతిరేకంగా ఓటువేయడం జరిగిందన్నారు. స్థానిక మున్సిపల్ కాలనీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో బాలేపల్లితో పాటు పిసిసి ఉపాధ్యక్షుడు ఎస్.మార్టిన్ లూథర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మోతా శారద, నిడదవోలు కో ఆర్డినేటర్ మేడవరపు భద్రం దొర తదితరులు మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకి తాము వ్యతిరేకం కాదని పార్లమెంట్ సాక్షిగా లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పష్టం చేసారన్నారు. బీజేపీ మాత్రం మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్




పార్టీయే అడ్డుకుందని దుష్ప్రచారం చేయడం దారుణమన్నారు. రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలపై చేసిన విమర్శలను వారు తీవ్రంగా ఖండించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన ఇన్నేళ్ల తరువాత 2023లో రాజ్యసభలో పాస్ అయిన మహిళా రిజర్వేషన్ బిల్లును తెరపైకి తెచ్చి కుట్రలు చేయడం సమంజసం కాదన్నారు. 2023లోనే మహిళా బిల్లును ప్రవేశపెట్టారని, అయితే దాని అమలుపై ఇప్పటికీ స్పష్టత లేదని మురళీధర్ పేర్కొన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తవ్వడానికి సంవత్సరాలు పట్టే పరిస్థితిలో మహిళా బిల్లును ఎలా అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు.డీమిలిటేషన్ పేరుతో ఉత్తర భారత దేశంలోని రాష్ట్రాల్లో సీట్లు పెంచుకుని దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయాలని చూడటం బీజేపీకి తగదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీగా గెలిపించి కేంద్ర సహాయ మంత్రి పదవి ఇస్తే దాన్ని అనుభవించిన తరువాత పార్టీ మారి ఇప్పుడు కాంగ్రెస్‌ను విమర్శించడం పురంధరేశ్వరికి సమంజసం కాదన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబిసిలతో పాటు మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ఎన్నో పథకాలు అమలు చేసిందన్నారు. ఇప్పుడు ఎంపీ దగ్గుబాటి కాంగ్రెస్ పార్టీయే మహిళా రిజర్వేషన్ బిల్లును పాస్ కాకుండా అడ్డుకుందని దుష్ప్రచారం చేసినా ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీపై అనవసర ఆరోపణలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా డాక్టర్స్ సెల్ చైర్మన్ రాజశేఖర్, రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి సింధియా రాణి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దేవత సుధాకర్, అర్బన్ బీసీ సెల్ చైర్మన్ తాడి సూరిబాబు, అనపర్తి ఇన్చార్జి గుండ్రపు ఏసు, బిక్కవోలు ఇన్చార్జి కొల్లి చిన్న, బర్రే సుబ్రహ్మణ్యం, ఎండి ఆలీ, మురళీకృష్ణ, నిల్లా వీర్రాజు, యాళ్ళ వీర భద్రరావు, లలిత, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు బిఎల్ఓ డ్యూటీలు వద్దు

**వేసవి సెలవులు ప్రకటించాలి.సిఐటి యు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర డిమాండ్.**

**పత్తికొండ ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలోని పేద గర్భిణీలు, బా లింతలు,చిన్న పిల్లలకు అంగన్ వాడీలు అనేక సేవలు అందిస్తున్నారని,ఇప్పటికే పనిభారమై తీవ్ర ఒత్తిడికి గురవుతున్న నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దే శవ్యాప్త జనాభా లెక్కలు సెన్సెస్, బూత్ లెవెల్ ఆఫీసర్ డ్యూటీలు చేయాలని ఒ త్తిడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్న ట్లు సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర తెలిపారు.గురువారం పత్తి కొండ పట్టణంలోని సిడిపిఓ కార్యాల యం ముందు అంగన్వాడి వర్కర్స్ అం డ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధ ర్నా కార్యక్రమాన్ని చేపట్టి ఐసిడిఎస్ కా ర్యాలయ సిబ్బంది సుధాకి ఈ కార్యక్ర మానికి అంగనవాడి సిఐటియు వర్క ర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్య క్షురాలు చిట్టెమ్మ అధ్యక్షతన వహించగా ముఖ్య అతిథులుగా సిఐటియు కార్య దర్శి ఎం.రవిచంద్ర, పాల్గొన్నారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో మాతృ మరణాలు శిశు మరణాలు తగ్గించడానికి కృషి చేస్తూ ప్రీస్కూల్ నడ పడంతోపాటు గర్భని బాలింతలకు టేక్ హోమ్ రేషన్ ఇస్తున్నారని ఆరోగ్య సల హాలు గృహ సందర్శనలు నిత్యం పని భారం పెరుగుతున్నప్పటికీ అంగన్వాడీ లకు అదనపు పనులు అప్పగించడం వ ల్ల ప్రీస్కూల్ దెబ్బతింటుందని గతంలో ని అనేకసార్లు ప్రభుత్వానికి విన్నవించా మని ఎలాంటి ఫలితం లేని నైపథ్యంలో సమ్మె కూడా చేశామని,దీనికి స్పందించి న రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు అ దనపు పనులు అప్పగించరాదని ప్రభు త్వం కూడా జీవో జారీ చేసినప్పటికీ దా నికి విరుద్ధంగా జనాభా లెక్కల సెన్సెస్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలని అధి కారులు ఒత్తిడి చేయడం మరింతగా ఒ త్తిడి చేస్తే తీవ్ర మనోవేదన గురవుతార ని,అన్ని రంగాలకు వేసవి సెలవులు ఉ న్నా అంగన్వాడీలకు మాత్రమే వేసవి సె లవులు లేవని అయితే ఈ సంవత్సరం వేసవి సెలవులు ప్రకటిస్తామని చెప్పిన ప్రభుత్వం ఎందుకు అదనపు పని భా రం మోపుతున్నారో అర్థం కావడం లేద ని విమర్శించారు.ప్రభుత్వం వెంటనే ఆ లోచించి అదనపు పని భారం తగ్గిస్తూ వేసవి సెలవులు ప్రకటించి అంగన్వాడీ ల ఆరోగ్య పరిరక్షణకు తగు చర్యలు తీ సుకోవాలని,అదనపు యాప్ల వల్ల గ్రామీ ణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ రాక తీవ్ర ఇ బ్బందులు పడుతున్నారని దీన్ని దృష్టి లో ఉంచుకొని యాప్ల పని భారం తగ్గిం చాలని డిమాండ్ చేశారు.తక్కువ వేత నాలతో సంక్షేమ కార్యక్రమాలని ప్రజల కు సక్రమంగా అందించే అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తు న ఉద్యమ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకు రాలు దూదేకొండ లక్ష్మి, సావిత్రిబాయి, రమాదేవి జయలక్ష్మి నరసమ్మ హైమావ తి పద్మావతి కళావతి తదితరులు పా ల్గొన్నారు.




## రావిమానుపాలెం పిటిజి వీధిలో ఎట్టకేలకు మంచినీటి బోర్ ప్రారంభం



**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** దశాబ్దాల నాటి కల నెరవేరింది. దీంతో తమంతా పదేళ్ల తర్వాత ( బోర్ నీళ్ళు) మంచినీరు తాగడం పట్ల ఎంతో ఆనందంగా ఉందంటున్నారు ఆ విధీ ఆదివాసీ గిరిజనులు.వివరాల్లోకి వెళితే కొయ్యూరు మండలంలోని వెలగలపాలెం పంచాయితీ శివారు వీధిగా రికార్డుల్లో ఉన్న రావిమానుపాలెం విధీ లో ఇరవై కుటుంబాల వారు దాదాపు 12 ఏళ్లుగా ప్రత్యేక వీధి ఏర్పాటు చేసుకుని నివాసం ఉంటున్నారు. వీరంతా పోడు భూములు చేసుకుని వ్యవసాయం చేసి జీవిస్తున్నారు. తమకు మంచినీటి బోర్ ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యం కల్పించాలంటూ గత పదేళ్లుగా ఇక్కడ నుండి ఎన్నికైన పలువురు పంచాయితీ సర్పంచ్ లు గా గెలిచిన వారికి విన్నవిస్తూనే ఉన్న ఏ ఒక్కరూ కృషి చేయలేదని ఆ గ్రామస్తులు తెలిపారు. అయితే ఇటీవల సర్పంచ్ గా ఉన్న ఇదవాడ రత్నకుమారి, స్థానిక టీడీపీ నాయకులు (సర్పంచ్ భర్త) సత్యనారాయణ ప్రత్యేక చొరవతో ఇక్కడ బోర్ ఏర్పాటు కు ఆర్ డబ్ల్యూ ఎస్ జే ఈ ఈ తో సంప్రదించి బోర్ ఏర్పాటు కు చర్యలు తీసుకున్నట్టు గ్రామస్తులు తెలిపారు. దీంతో ఆయన నిధులు మంజూరు చేయటం తో గురువారం ఎట్టకేలకు ఇక్కడ మంచినీటి బోర్ నిర్మించగా హ్యాండ్ బోర్ నిర్మించగా తాగునీరు పొందున్నామని, ఇకపై తమకు కాలువ నుంచి వచ్చే నీరు, ఊట గెడ్డ నీళ్లు తాగే శ్రమ తగ్గించినట్టు రావిమానుపాలెం పిటిజి వీధిలో ప్రజలు తెలిపారు. పన్నెండేళ్ళ కల నెరవేరిందనీ స్థానిక సర్పంచ్ ఇదవాడ రత్నముమారి, భర్త టీడీపీ పంచాయితీ ఇంచార్జి సత్యనారాయణ లు, ఆర్ డబ్ల్యూ ఎస్ జే ఈ ఈ సాయి కృష్ణ లకు పిటిజి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ బోర్ ప్రారంభం కార్యక్రమం లో గ్రామస్తులు రాంబాబు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత



**గొలుగొండ ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ సబ్ స్టేషన్ పరిధిలో 11 కేవీ చీడిగుమ్మల ఫీడర్‌కు సంబంధించిన చెట్టులు క్లియరెన్స్ పనుల కారణంగా నేడు విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు గొలుగొండ సబ్‌స్టేషన్ నుంచి కంఠారం ఎబి స్విచ్ వరకు విద్యుత్ నిలిపివేయబడుతుంది. ఈ సందర్భంగా పప్పుశెట్టి పాలెం, జోగంపేట, జానకి రాంపురం, నర్సింగపల్లి, సాలికమల్లవరం, హుకుంపేట, పాతమల్లంపేట, కొత్తపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. అందువల్ల సంబంధిత గ్రామాల ప్రజలు సహకరించాలని నర్సీపట్నం డివిజనల్ ఇంజనీరు సంబంగి రామకృష్ణ కోరారు.

## నాదెండ్ల భాస్కరరావు పార్థివదేహానికి నివాళి అర్పించిన జనసేన ఇన్ఛార్జ్ రాజాన వీర సూర్యచంద్ర



**నర్సీపట్నం ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మరణం పట్ల జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ఛార్జ్ రాజాన వీరసూర్యచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో ని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ నివాసానికి వెళ్లి నాదెండ్ల భాస్కరరావు పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ నాదెండ్ల భాస్కర్ రావు ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన గొప్ప నాయకుడని, ఆయన రాజకీయ జీవితం ఎంతో మందికి ఆదర్శమని పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజా జీవితంలో కొనసాగిన భాస్కరరావు న్యాయవాదిగా రాజకీయవేత్తగా విశేష గుర్తింపు పొందారని పేర్కొన్నారు. విజయవాడ ఈస్ట్, వేమూరు నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేగా, ఖమ్మం నుంచి ఎంపీగా ప్రజలకు సేవలందించిన ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటని అన్నారు. ప్రజా సమస్యలపై లోతైన అవగాహనతో ఆయన పనిచేసిన తీరు స్ఫూర్తిదాయకమని తెలిపారు. అలాగే దుఃఖసమయంలో నాదెండ్ల మనోహర్కి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ లోటు తీరనిదని, భగవంతుడు కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.

## రైతుల యొక్క భూ సమస్యలను పరిష్కరించేందుకు రీ సర్వే కార్యక్రమం. తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు







**మాచవరం ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** రైతుల యొక్క భూ సమస్యలను పరిష్కరించేందుకే రీ సర్వే కార్యక్రమం ఏర్పాటు చేశామని మాచవరం మండల తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు అన్నారు. గురువారం ఐదవ రీ సర్వే కార్యక్రమంలో భాగంగా మాచవరం మండలం పిన్నెల్లి గ్రామ శివాలయం ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ రైతులు తమ భూమికి సంబంధించిన హక్కు ధ్రువపత్రాలను సంబంధిత కార్యాలయంలో అందజేసి ఈ రీసర్వే కార్యక్రమాల్లో పాల్గొని తమ భూమికి సంబంధించిన ద్రవ పత్రాలు సక్రమంగా ఉంటే వెంటనే వారికి రాజాముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయడం జరుగుతుంది అన్నారు గతంలో మాచవరం మండలంలో ఒకటి మరియు రెండు దశల రీ సర్వే నిర్వహించి రైతులకు పాసుపుస్తకాలు అందజేశామన్నారు. ప్రస్తుతం ఐదో దస రి సర్వే కార్యక్రమం చేపట్టామన్నారు. ముందుగా గ్రామ రైతులు మరియు నాయకులతో కలిసి పిన్నెల్లి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా రైతులకు ఈ సర్వే కార్యక్రమం పై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దారు కీర్తి సుధా స్రవంతి సర్వేర్ సిలోమాను ఖాన్ ఆర్ ఐ మొక్కంటి, విఆర్వో నాంచారయ్య, గ్రామ పెద్దలు రామిరెడ్డి సుభాని వీఆర్ఏలు గ్రామ రైతులు పాల్గొన్నారు

## కావూరులో ఘనంగా రామలింగేశ్వర స్వామి వార్షికోత్సవం







**(రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి ,ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** కావూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి వారి వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు గురువారం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం గణపతి హోమం నిర్వహించి అనంతరం స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ పాల్గొన్నారు. శివ ప్రసాద్ కు ఆలయం పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, స్థానిక నాయకులు మండవ తాతాజీ, కొడాలి శ్రీనివాసరావు ,మల్లాది రామకృష్ణ, సుఖవాశి వాసు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఐ రమేష్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్

**10,000 రూపాయలు జరిమానా**



**చిలకలూరిపేట ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో మద్యం తాగి వాహనం నడుపుతూ ఒక వ్యక్తి పట్టుబడ్డారు. నిందితుడిని గౌరవ ఏజేసీజే కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం అతడికి 10,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

## అంగరంగ వైభవంగా శ్రీ ఎర్ర కొండమ్మ జాతర

**భక్తులను కనువిందు చేసిన శక్తి వేషాలు అమ్మవారి ఘటాలు**

**మొక్కులు చెల్లించుకున్న భక్త జన సమూహం**

**వేలాదిక తలలు వచ్చిన మహిళలు భక్తులు**





**కొయ్యూరు అల్లూరి జిల్లా ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** గిరిజన ప్రాంత ఇలవేల్పు కోరికలు తీర్చే కల్పవల్లి భక్తుల కొంగు బంగారమైన శ్రీ శ్రీ శ్రీ ఎర్ర గుండమ్మ జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. మండలంలో శరభన్నపాలెం నడిః పాలెం గ్రామాల మధ్య వెలసిన ఎర్రగొండమ్మ జాతర మహోత్సవాలను కనివిని ఎరుగని రీతిలో జరిపించేందుకు ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నుండి నాలుగు రోజులు పాటు నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా ఆలయ కమిటీ చైర్మన్ గొడ్డేటి మహేష్ శరభన్నపాలెం నుండి డప్పు వాయిద్యాలు తో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి దర్శించుకున్నారు అలాగే వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి కానుకలు సమర్పించి దర్శించుకున్నారు. అనంతరం సాయంత్రం శరభన్నపాలెం నడింపాలెం వెలగల పాలెం బట్టపనుకుల గ్రామాల నుండి అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారి ఘటాలతో, శక్తి వ్యాసాలతో డప్పు వాయిద్యాలు తో ఊరేగింపుగా తరలి వచ్చారు. అనంతరం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భజన బృందాలు కోలాట నృత్యాలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం శ్రీ. పతంగి నందగిరి స్వామి ఎర్ర కొండమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దానధర్మ ట్రస్ట్ చారిటబుల్ ట్రస్ట్ సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ ను స్వామీజీ సత్కరించి భక్తులకు ప్రసాదాలు అందజేశారు ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడంలో నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుసిరెడ్డి శివప్రసాద్, లోకుల కిరణ్ మాస్టర్, పిఎసిస్ అధ్యక్షుడు సుమ్మర్ల సాంబశివరావు, శర్భన్నపాలెం మాజీ సర్పంచులు దారకొండ నారాయణమూర్తి,కిముడు సత్యనారాయణ, మాజీ వైస్ సర్పంచ్ సంపరి త్రిమూర్తులు పాలపర్తి సత్యనారాయణ, పందల శివ, ఎర్రేసు, ప్రకాష్ ముందున్నారు

## రైల్వే నిర్మాణ పనులకు ప్రతి ఒక్కరి సహకారం అవసరం. ఆర్డీవో మురళీకృష్ణ



**మాచవరం ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** రైల్వే డబ్లింగ్ నిర్మాణ పనులకు నిర్వాసితులు సహకరించాలని గురజాల ఆర్డీవో మురళీకృష్ణ అన్నారు. పిడుగురాళ్లలోని నూతన మున్సిపల్ కార్యాలయంలో భూములకు సంబంధించిన రైతులతో మాట్లాడారు ఈ రైల్వే డబ్బింగ్ లైన్ వల్ల భూములు కోల్పోతున్న రైతులు తమ యొక్క భూమికి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లను సబ్మిట్ చేయాలన్నారు. ప్రభుత్వపరంగా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తామని ఆర్డీవో భరోసా ఇచ్చారు. భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని ఎవరు భయపడాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు .దాచేపల్లి .పిడుగురాళ్ల మండలాల్లోని గ్రామాల్లో భూములను పరిశీలించామని ఆర్డిఓ అన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధుబాబు రెవెన్యూ అధికారులు రైతులు పాల్గొన్నారు

## నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం అభివృద్ధి కొరకు విరాళం



**నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు బనగానపల్లె ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు బనగానపల్లె వాస్తవ్యులు నందవరం శ్రీనివాసులు గారు వారి ధర్మపత్ని లక్ష్మీదేవి గారు కుమారుడు నరేష్ బాబు ధర్మపత్ని లక్ష్మి రాజేశ్వరి గారు వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 1,04,116/- రూ చందాను ఆలయ డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందచేశారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అనారోగ్యం నుండి త్వరగా కోలుకోవాలని బనగానపల్లె ఆంజనేయ స్వామి కి పూజలు,జనసేన పార్టీ నాయకులు పూజలు





**నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు బనగానపల్లె ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు,జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు అనారోగ్యం కారణంగా జరిగిన శస్త్ర చికిత్స నుండి త్వరగా కోలుకోని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టాలని బనగానపల్లె పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయం లో జనసేన పార్టీ బనగానపల్లె నియోజకవర్గ నాయకులు భాస్కర్ జనసేన నాయకులతో కలిసి శ్రీ పవన్ కళ్యాణ్ గారి గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు భాస్కర్ మాట్లాడుతూ కోట్లాదిమంది ప్రజల ప్రార్థనలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు త్వరగా కోలుకొని మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో అంకితం అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్షావలి, రాఘవేంద్ర, సునీల్ మణికంఠ, సుబ్బరాయుడు, కార్తీక్, శ్రీనివాసులు, నాగేంద్ర, సుధాకర్, రామకృష్ణ, రాఘవ తదితరులు పాల్గొన్నారు

## గిరిజన ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్లు పంపిణీ





**దేవీపట్నం, ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా దేవీపట్నం మండలంలోని తాటివాడ, డీఎన్ పాలెం, మునకలగూడెం, పెద్దూరు, పాముగండి గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. శ్రీ సాయి పరబ్రహ్మ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు రూ.35 వేల విలువైన 10 రకాల నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను మొత్తం 35 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మిషన్ కన్వీనర్ కె.ఎస్. మూర్తి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందజేసిన పౌష్టికాహార సరుకులను సద్వినియోగం చేసుకుని గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో రక్తహీనత సమస్యతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీలకు ఈ కిట్లు ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ సభ్యులు పద్మిని, వైష్ణవి, కె. బాపిరాజు తదితరులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన భూముల అక్రమ ఆక్రమణలపై కఠిన చర్యలు ఎస్టీ కమిషన్ విచారణలో కీలక నిర్ణయాలు




**రంపచోడవరం, ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** విజయవాడలోని ఎస్టీ కమిషన్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ సోళ్ల బొజ్జి రెడ్డి అధ్యక్షతన విచారణ సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా భూ సమస్యలపై సమగ్రంగా పరిశీలన జరిపి, బాధిత గిరిజనులకు న్యాయం కల్పించే దిశగా పలు ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. విచారణలో గిరిజనుల భూములు అక్రమంగా ఆక్రమించబడుతున్నాయని చైర్మన్ స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భూ సమస్యలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను లోతుగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా తగిన మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రభుత్వ విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులను కమిషన్ కార్యాలయానికి విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఒక శాఖకు చెందిన అధికారి ఆలస్యంగా హాజరుకావడంతో, ఆయనపై జరిమానా విధించారు. ఆ జరిమానా మొత్తాన్ని సంబంధిత బాధితులకు చైర్మన్ స్వయంగా అందజేయడం విశేషంగా నిలిచింది. ఈ రోజు మొత్తం ఆరు శాఖలకు సంబంధించిన సమస్యలపై విచారణ జరిపి, తగిన తీర్పులు ప్రకటించారు. ఈ సమావేశానికి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కూడా హాజరయ్యారు. కమిషన్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కొత్తపాలెంలో రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలను ప్రారంభించిన యరపతినేని నిఖిల్





**మాచవరం ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం కొత్తపాలెం గ్రామంలో గంగా పార్వతీ సమేత నీలకంఠేశ్వర స్వామి వారి 21వ వార్షిక కళ్యాణ మహోత్సవ వేడుకలు పురస్కరించుకొని గురువారం రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలను గురజాల నియోజకవర్గ టిడిపి యువ నాయకులు యరపతినేని నిఖిల్ ప్రారంభించారు. మొదటి రోజు జతపండ్ల విభాగంలో 11 జతల ఎడ్లు పోటీల్లో నిలిచాయి ఈసందర్భంగా యువనాయకులు నిఖిల్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఈ గ్రామంలో గ్రామస్తులందరూ కలిసి నీలకంటేశ్వర స్వామి వారి కళ్యాణ వేడుకలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమం తో పాటు రాష్ట్రస్థాయి ఎడ్లపాటి కూడా నిర్వహించటం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు ఈ ఎడ్ల పోటీలు పోటీల్లా కాకుండా స్నేహపూర్వకంగా నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జమ్మి గుంపుల వెంకటేశ్వర్లు యామని రామారావు మాలపాటి మల్లయ్య జమ్మిగంపల సైదయ్య యామని వెంకట్రావు సత్యనారాయణ వెంకటేశ్వర్లు మునగాల నారయ్య సాంబయ్య గుదే రామారావు గ్రామస్తులు క్రీడా కమిటీ పాల్గొన్నారు

# సమాజ అభ్యున్నతి, హితం కోసం భగీరథుడు చేసిన కృషి అందరికీ ఆదర్శం

- జగ్గంపేటలో ఘనంగా శ్రీ భగీరథుని జయంతి వేడుక..

-భగీరథునికి నివాళులర్పించి ఎకరం స్థలంతో సగరులకు కమ్యూనిటీ ఏర్పాటుకు శంకుస్థాపన..





**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** సమాజ అభ్యున్నతి, సమాజ హితం కోసం పట్టుదల, సంకల్పబలంతో శ్రీ భగీరథుడు చేసిన తపస్సు, కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని జగ్గంపేట ఎమ్మెల్యే, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. గురువారం భగీరథ మహర్షి జయంతి కార్యక్రమం జగ్గంపేట మండలంలోని గుర్రంపాలెం సగరపేట, మన్యం వారి పాలెం, రాజపూడి, రామవరం గ్రామాలలో ఘనంగా జరిగింది. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాలకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హాజరై భగీరథ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పోలవరం గట్టు పైన కాపు కళ్యాణ మండపం పక్కన సగరులకు ఎకరం స్థలంలో కమ్యూనిటీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అనంతరం భారీ ర్యాలీగా కాపు సామాజిక భవనానికి చేరుకుని సభ నిర్వహించారు. ఈ సభలో జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నియోజకవర్గంలో శ్రీ భగీరథుని జయంతి ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. భగీరథుడు గంగను భూమికి తీసుకువచ్చిన మహనీయుడిగా చరిత్రలో నిలిచారని ఆయన తెలిపారు. భగీరథుని పట్టుదల, సంకల్పబలం, సమాజ హితం కోసం ఆయన చేసిన తపస్సు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని ఆయన అన్నారు. ప్రజల సంక్షేమం కోసం, అంకితభావంతో పనిచేయడం వంటి విలువలు భగీరథుని జీవితంలో మనకు స్పష్టంగా కనిపిస్తాయని కొనియాడారు. భగీరథుడు తన పూర్వీకుల విమోచనార్థం గంగను భూమికి తీసుకురావడంలో అపారమైన తపస్సు చేసి సాధించిన విజయాన్ని గుర్తుచేసుకుంటూ, నేటి తరానికి ఆయన జీవితం ప్రేరణగా నిలుస్తుందని నెహ్రూ వివరించారు.భగీరథ ప్రయత్నం" అనే పదం కఠినమైన లక్ష్యాన్ని సాధించడానికి చేసిన మహత్తర కృషిని సూచిస్తుందని ఆయన పేర్కొన్నారు. నేను మొట్టమొదటి ఎమ్మెల్యేగా ఎత్తి పోతల పథకం తీసుకొచ్చినప్పుడు అపర భగీరథులు అని నన్ను పిలవడంతో ఆ మహనీయుని స్పూర్తిగా తీసుకుని నాలుగు ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకొచ్చి ప్రతి ఎకరానికి నీరు ఇవ్వాలని సంకల్పంతో పనిచేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, కందుల చిట్టిబాబు, ములికి సత్యనారాయణ, పోంద్రు బాలనాగు, పోట్రు కృష్ణ, గుర్రం మహాలక్ష్మి, సగర కార్పొరేషన్ డైరెక్టర్ లు మొగిలి అప్పారావు, ములికి సూరిబాబు, నక్క కిషోర్, పోట్రు రాముడు, చనిబోయిన నూకరాజు, తంగెళ్ల అప్పారావు, అధిక సంఖ్యలో సగరులు పాల్గొన్నారు.

# 26 న తిరుపతి లో భారీ కార్మిక మహా ప్రదర్శన

లెనిన్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్తాశీ

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు

రాజమండ్రిలో ఏఐటీయూసీ బైక్ ర్యాలీ

కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ రద్దు కై ఉద్యమిద్దాంలి.

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాంబాబు








**రాజమండ్రి ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** ఏప్రిల్ 26 నుండి 28 వరకు తిరుపతి జరిగే ఏఐ టియుసి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని , ప్రపంచ కార్మిక సోషలిస్ట్ నాయకుడు వి ఐ లెనిన్ 156 జయంతి సందర్భంగా బుధవారం ఏఐటీయూసీ తూర్పు గోదావరి జిల్లా సమితి ఆధ్వర్యంలో రాజమండ్రి లో బైక్ ర్యాలీ జరిగింది. అంతకుముందు సీపీఐ కార్యాలయం లో వి ఐ లెనిన్ 156 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ బైక్ ర్యాలీ ను ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా ఉపధ్యక్షులు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాంబాబు లు జెండా ఊపి ప్రారంభించారు ఈ ర్యాలీ శ్యామల సెంటర్, మెయిన్ రోడ్, కోటగుమ్మం, దేవీచౌక్ మీదుగా కంబాల చెరువు వరకు చేరుకుంది ముఖ్య అతిథిగా పాల్గొన్న తాటిపాక మధు , కె రాంబాబు మాట్లాడుతూ ఏప్రిల్ 26వ తిరుపతి లో భారీ ప్రదర్శన బహిరంగ సభ జరగనున్నదని మొదట ప్రదర్శన ఆర్టీసీ బస్టాండ్ నుండి ప్రారంభమవుతుందని ఇందిరా మైదాన గ్రౌండ్లో భారీ బహిరంగ సభ జరిగినని ఆయన తెలియజేశారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, పని ప్రదేశాల్లో నష్టపరహారాలు, పర్మినెంట్ కార్మికులకు డిఏలు, సరెండర్ లీవులు బిల్లులు, చెల్లించాలని తదితర డిమాండ్ల సాధనకై తిరుపతి ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలో భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ పోరాటానికై వేదిక కానున్నాయని ఆయన అన్నారు. కార్పొరేటర్లకు అనుకూలత కార్మికుల వ్యతిరేకత నరేంద్ర మోడీ నిరంకుశ మొండు వైఖరి విడనాడాలని కార్మికుల వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని కార్మికులు పక్షాన నిరంతరం పోరాడుతున్న ఏకైక సంఘం ఏఐటీయూసీ అని తిరుపతిలో 26 జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభకు ఏఐటీయూసీ అనుబంధ ప్రజా సంఘాలు హమాలీ, మున్సిపల్ భవన నిర్మాణ,మెడికల్, ఆర్టీసీ, ఎలక్ట్రిసిటీ, అంగనవాడి, ఆశ, మధ్యాహ్నం భోజన పథకం, స్కూల్స్ పేపర్స్, గ్రామీణ ఉపాధి కూలీలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లం వెంకటేశ్వరావు, ఉపాధ్యక్షులు వి కొండలరావు, డిప్యూటీ సెక్రటరీ కె రామకృష్ణ, , జిల్లా ఉపాధ్యక్షులు సప్ప రమణ , జట్ల సంఘం అధికారభాడీ నల్ల రామారావు, అప్పల నాయుడు, వెంకటరావు, బాలకృష్ణ, మున్సిపల్ నాయకులు రెడ్డి రమణ, దేవి, రమణ, వీరబాబు, పేపర్ మిల్ నాయకులు జి ఏ రామారావు, సీపీఐ నాయకులు కె జ్యోతిరాజు, కె శ్రీనువాస్ పి త్రిమూర్తులు, పి లావణ్య, వానపల్లి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 20 ఏళ్ల సమస్యలకు పరిష్కారం

- అన్నపూర్ణమ్మపేటలో అభివృద్ధి వేగం...
- కొత్త రోడ్లు, డ్రైనేజ్ పనులు ప్రారంభం
- రూ.1.20 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి
- ప్రజల అభిప్రాయానికే ప్రాధాన్యం
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్






**రాజమహేంద్రవరం ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** స్థానిక 6వ డివిజన్ అన్నపూర్ణమ్మపేట రైల్వే గేట్ పరిసర ప్రాంతంలో గత 20 సంవత్సరాలుగా కొనసాగుతున్న రోడ్లు, డ్రైనేజీలు తదితర సమస్యలకు కూటమి ప్రభుత్వం పరిష్కారం చూపిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. దీనిపై స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ రహదారి దయనీయ స్థితిలో ఉండగా, పలు ప్రభుత్వాలు మారినా సమస్య పరిష్కారం కాలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారని... దానికి తాము శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామన్నారు. స్థానిక 6వ డివిజన్ అన్నపూర్ణమ్మపేట రైల్వే గేట్ వద్ద రూ. 20 లక్షలతో చేపట్టిన సీసీ డ్రైనేజి ఇతర పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ టీడీపీ నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు, డివిజన్ ఇంఛార్జ్ మజ్జి మణికంఠ తదితరులతో కలిసి ఈ రోజు శంఖుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... 2014-19 మధ్య కాలంలో ప్రతిపాదనలు వచ్చినప్పటికీ అనివార్య కారణాల వల్ల పనులు ముందుకు సాగకపోగా, తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది వ్యవధిలోనే అన్నపూర్ణమ్మపేట రైల్వే గేట్ నుంచి బైపాస్ రోడ్డు దాటి తాడితోట వరకు రహదారి నిర్మాణం చేపట్టి పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెల్లడించారు. ఇప్పటి వరకు ఈ ప్రాంతంలో డ్రైనేజ్ సదుపాయం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, తాజాగా రూ.20 లక్షల వ్యయంతో డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. అదేవిధంగా రూ.40 లక్షలతో రోడ్డు నిర్మాణం, ప్రజల అవసరాల మేరకు మరో రూ.45 లక్షలతో పనులు చేపట్టినట్లు తెలిపారు. మొత్తం మీద ఈ వార్డులో రూ.1.20 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికే పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం ప్రజల అభిప్రాయానికి వ్యతిరేకంగా రైల్వే బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని యత్నించిందని, ఇందుకు గాను ఇళ్లకు, దేవాలయాలకు కూడా గుర్తులు పెట్టినట్లు ఆరోపించారు. అయితే స్థానికుల ఆందోళనలతో ఆ ప్రాజెక్ట్ను వ్యతిరేకిస్తూ ప్రజల పక్షాన నిలబడి, "ప్రజలు కోరిందే చేస్తాం, వద్దనేది చేయం" అనే హామీ ఇచ్చామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అదే హామీని నిలబెట్టుకుంటూ, రైల్వే బ్రిడ్జ్కు ప్రత్యామ్నాయంగా అన్నపూర్ణమ్మపేట గేట్ వద్ద నుంచి సంహిత డిగ్రీ కాలేజ్ వరకు ఇరువైపులా రహదారులను అభివృద్ధి చేస్తూ ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఇంకా రూ.2.30 కోట్లతో మిగిలిన అభివృద్ధి పనులు పూర్తిచేస్తే, ఈ వార్డులో రోడ్లు, డ్రైనేజ్ సమస్యలు పూర్తిగా పరిష్కారం అవుతాయని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుతుందని పేర్కొన్నారు. ఈ పనులను పుష్కర్ గ్రాంట్ కింద త్వరలోనే పూర్తి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ప్రజల అభిప్రాయానికే ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి పనులు చేపట్టడం ప్రభుత్వ ధ్యేయమని, స్థానికుల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, ఛాంబర్ మాజీ అధ్యక్షులు దొండపాటి సత్యంబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నక్కా చిట్టిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, మైనారిటీ నాయకులు మహ్మద్ అబ్దుల్లా, నగర కమిటీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రవి, జిల్లా అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, కొల్లి బుజ్జి, అట్టాడ రవి, కిలపర్తి నాగభూషణం, బోను ఈశ్వరి, ప్రసాద్, శ్రీను, అధిక సంఖ్యలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జన గణ మన 2027 శిక్షణ






**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో గల పిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా జన గణన 2027 శిక్షణ కార్యక్రమం గురువారం మండలంలో జనాభా గణన కార్యక్రమంలో భాగంగా మూడు బ్యాచిలుగా యెన్యూన్ మారేటర్ల మరియు పర్యవేక్షకుల శిక్షణా కార్యక్రమం దిగ్విజయంగా పూర్తయింది ఎ న్యూ మారేటర్ల మరియు పర్యవేక్షకులకు చార్జ్ ఆఫీసర్ టీవీ ఎల్ రాజు జనగణనకు సూచనలు చేశారు అనంతరం జనగణకు సహకరించిన వారికి సన్మానించడం జరిగింది

## వైభవంగా గంగా పార్వతీ సమేత నీలకంఠేశ్వర స్వామి వారి కళ్యాణం



**మాచవరం ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం కొత్తపాలెం గ్రామంలో గంగా పార్వతీ సమేత నీలకంఠేశ్వర స్వామి వారి 21వ వార్షిక కళ్యాణ మహోత్సవ వేడుకలు గురువారం దేవస్థాన ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి అనంతరం దంపతుల సమేతంగా పీటల మీద కూర్చొని మాంగల్య ధారణ మరియు స్వామివారికి తలంబ్రాలు పోశారు. కళ్యాణ వేడుకలు పురస్కరించుకొని వేలాదిమంది భక్తులకు దేవస్థాన కమిటీ మరియు దాతల సహాయంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకలు తిలకించేందుకు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు ఈ సందర్భంగా దేవాలయానికి ప్రత్యేక విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ కొత్తపాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

## వడగండ్ల వాన పై రైతులను ఆదుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రితో ఫోన్ లో మాట్లాడిన షబ్బీర్ అలీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండల కేంద్రంలో ఇటీవల కురిసిన వాడగాండ్ల వనాలకు పంట నష్టం జరగడంతో బాధిత రైతులు రాష్ట్ర ప్రభిత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ని కలిసి తమని ప్రభుత్వం తరపున ఆదుకోవాలని గురువారం రైతులు వినిపించారు. రైతుల అభ్యర్థన మేరకు వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి శ తుమ్మల నాగేశ్వరా రావుగారితో మాట్లాడి త్వరగా రైతులను ఆదుకోవాలని ఫోన్లో మాట్లాడారు. సానుకూలంగా స్పందించి కాబినెట్ మీటింగులో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంద్రకరణ్ రెడ్డి, సుదర్శన్, మోహన్ రెడ్డి, దయాకర్ రెడ్డి, లింబాద్రి, రాంచంద్రం తతిదారులు పాల్గొన్నారు.

## దిల్లీవాల స్వీట్ హోమ్ లో నకిలీ చాక్లెట్లు

-నకిలీ బౌంటి చాక్లెట్లు అమ్ముతున్నారని బాధితుల ఆందోళన..

-చాక్లెట్ పై ఎఫ్ ఎస్ ఎస్ కోడ్ ఉండదు-ఎమ్మార్పీ రేటు ఉండదు..

-నకిలీవి విక్రయిస్తూ వినియోగదారులతో గొడవపడ్డ యజమానులు..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఏప్రిల్: 23 (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, డబ్బుకు కక్కుర్తి పడి చిన్నపిల్లలు ఇష్టంగా తినే చాక్లెట్లను విక్రయిస్తూ స్వీట్ హోమ్ దుకాణాల యజమానులు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. నాసిరకం చాక్లెట్లు, వస్తువులు తినడంతో జనం వాటిని తిని రోగాల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. స్వీట్ హోమ్, బేకరీలలో డూప్లికేట్ చాక్లెట్లు, తినుబండారాలు విక్రయిస్తున్న సంబంధిత ఫుడ్ ఇన్స్ పెక్టర్ పట్టించుకోవడంలేదు. ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తా వద్దగల దిల్లీవాల స్వీట్ హోమ్ లో పిప్రీ గ్రామానికి చెందిన వ్యక్తులు తమ పిల్లల కోసం బౌంటి చాక్లెట్ ను కొనుగోలు చేశారు. ఖరీదైన బౌంటి చాక్లెట్ కవర్ పై ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ కోడ్ సైతం ఈ చాక్లెట్ కవర్ పై లేదు. దీంతో పిప్రి గ్రామానికి చెందిన వినియోగదారులు దీల్లీవాలా స్వీట్ హోమ్ యజమానికి నకిలీ బౌంటి చాక్లెట్లు విక్రయిస్తున్నారంటూ చెప్పారు. పోలీసులకు సైతం ఫిర్యాదు చేయడంతో స్వీట్ హోమ్ వద్దకు వచ్చారు. వాస్తవానికి ఒరిజినల్ చాక్లెట్ ధర రూ. 99 అయితే నకిలీ చాక్లెట్ ధర కేవలం రూ. 14 రూపాయలు ఉంటుందని దాన్ని వినియోదారులకు రూ. 99 రూపాయలకు విక్రయిస్తూ లాభాలు అర్ధిస్తున్నారని వినియోదారులు ఆరోపించారు. దుకాణ యజమాని మాత్రం తమ తప్పేమీ లేదని తాము డూప్లికేట్ చాక్లెట్లను చూసుకోలేదని వాదనకు దిగాడు. దీంతో వినియోగదారులు నిజామాబాద్ లోని ఫుడ్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేశారు. చిన్నపిల్లలు తినే చాక్లెట్లు నకిలీవి విక్రయిస్తున్నారని చెప్పడంతో దుకాణ యజమానితో పాటు మరో వ్యక్తి వినియోగదారుల పట్ల దురుసుగా ప్రవర్తించారు. ఇరు వర్గాలకు వాగ్వాదం జరగడంతో దుకాణం వద్ద ప్రజలు గుమ్మిగూడారు. నకిలీ చాక్లెట్లను తక్కువ ధరకు తీసుకొచ్చి చిన్నారులకు విక్రయిస్తూ వారి ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న దిల్లీవాల స్వీట్ హోమ్ పై ఆర్మూర్ మున్సిపల్ అధికారులు, ఫుడ్ ఇన్స్ పెక్టర్ తనిఖీ చేసి స్వీట్ హోమ్ ను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

## పురాతన జాతి కుంట చెరువు సుందరికరణకు చెర్యలు



**బెల్లంపల్లి ఏప్రిల్ 23(అఖండ భూమి న్యూస్):**బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే రడగంబాల బస్తీలోగల పురాతన జాతికుంట చెరువు సుందరీకరణ పనులలో భాగంగా గురువారం చేపట్టిన చెరువు విస్తీర్ణం సర్వేను పర్యవేక్షించిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి-రమేష్ బాబు.ఈ సందర్బంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ... జాతికుంట చెరువును గతంలో పలువురు ఆక్రమణదారులు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు వార్డ్ ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు, నిబంధనల ప్రకారం సంబంధిత అధికారుల ద్వారా చెరువు భూమిని పూర్తిస్థాయిలో సర్వే చేయించి, హద్దులను ఖరారు చేయిస్తామని, చెరువు హద్దుల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టి ఉంటే తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో పలువురు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## సీఎం రేవంత్ రెడ్డి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

ముక్కు నేలకు రాసి తప్పుకోవాలి..

కాళేశ్వరం పై హైకోర్టు తీర్పు సీఎంకు చెంపపెట్టు లాంటిది ..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 23 (అఖండ భూమి న్యూస్ );** కాళేశ్వరం ప్రాజెక్టుపై గత రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలకు హైకోర్టు తీర్పు చెంప పెట్టు లాంటిదని ఆయన వెంటనే రైతాంగానికి బహిరంగ క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ డిమాండ్ చేశారు ఈరోజు ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు 94 వేల కోట్ల రూపాయలు ఖర్చయిన ప్రాజెక్టులో లక్ష కోట్ల కుంభకోణం జరిగిందంటూ తప్పుడు ప్రచారం చేశారని విమర్శించారు జస్టిస్ గోస్ట్ కమిషన్ కాదది పీసీసీ ఏర్పాటు చేసిన కమిషన్ అని ఎద్దేవ చేశారు రెండేళ్ల క్రితం ప్రాజెక్టుకు మరమ్మతులు చేపడితే రైతాంగం ఎంతో సంతోషపడే వారని అన్నారు. కేవలం రాజకీయ కక్షతోనే కేసీఆర్ పై తప్పుడు ఆరోపణలు చేశారని హైకోర్టు తీర్పు స్పష్టం చేసిందన్నారు.

## నర్సంపేట్ ఆర్టీసీ డిపో ప్రాంగణంలో డ్రైవర్ ఆత్మహత్య ప్రయత్నం

దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలి

విప్లవ కార్మికుల సంఘాల డిమాండ్.




**బెల్లంపల్లి ఏప్రిల్ 23(అఖండ భూమి న్యూస్):**వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న శంకర్ గౌడ్ అనే డ్రైవర్ గురువారం ఆత్మహత్య యత్నం చేసుకున్నారు.ఏఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ... గత నాలుగు నెలలుగా వారికి రావలసిన పి.ఆర్.సి విషయాలలో సంబంధిత అధికారులకు విన్నవించుకున్న నిమ్మకు నీరు ఎత్తిన విధంగా వ్యవహరించడం ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు సమ్మెకు పూనుకున్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఆర్టీసీ కార్మికులు సుదీర్ఘ సమ్మె కొనసాగించారు.అప్పుడు 32 మంది ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యలకు గురి అయినారు. ఇప్పుడు కూడా అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం సమ్మె నివారించే చర్యలు గైకొనాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విప్లవ కార్మిక సంఘాల డిమాండ్ చేస్తున్నారు. ఆర్టీసీ కండక్టర్లు అలాగే డ్రైవర్లు ఎలాంటి ఆత్మహత్య ప్రయత్నం చేసుకోకూడదని, తమ సమస్యలు పరిష్కార సాధన కోసం సమ్మెను కొనసాగించాలని,పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే సంకల్పంతో మన హక్కులు మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉంది.గత టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలే కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్నదనేది జగమెరిగిన సత్యం,కావున తమ న్యాయమైన సమస్యల కోసం సమ్మె చేస్తున్న కార్మికుల ఐక్యతను విచ్చిన్నం చేసే శక్తులపై అప్రమత్తంగా ఉండి పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని,ఆర్టీసీ కార్మికులకు సూచిస్తున్నాము.ఈ కార్యక్రమంలో (ఏఐఎఫ్టీయూ) రాష్ట్ర నాయకులు ఎం.పోచమల్లు, సింగరేణి గని కార్మిక సంఘం (ఎస్జీకేఎస్) రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్,(టీయూసీఐ)రాష్ట్ర నాయకులు గోగర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు...

## సన్నబడాలని ఉందా? ఈ సంప్రదాయ పిండితో బరువు తగ్గడం ఎంత ఈజీనో



శరీర బరువు అదుపులో ఉంచుకోవాలని ఆశించేవారికి శుభవార్త! మన సంప్రదాయ భారతీయ ఆహారంలో ఒక అద్భుతమైన పోషకాహారం ఉంది. అదే సత్తు. కేవలం రుచిలో గొప్పదైన ఈ ఆహారం, బరువు తగ్గడానికి కూడా అద్భుతంగా పనిచేస్తుంది. ప్రొటీన్లు, పీచు పదార్థాలు పుష్కలంగా ఉండే సత్తు, మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతూనే బరువును నియంత్రించడంలో ఎలా సాయపడుతుందో ఇప్పుడు చూద్దాం. సత్తు, శనగలు లేదా ఇతర పప్పులను ఎండబెట్టి, వేయించి, మెత్తగా చేసిన పిండి. ఇది ప్రొటీన్, ఫైబర్, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం వంటి పోషకాలతో నిండిన సంప్రదాయ భారతీయ సూపర్‌ఫుడ్. బరువు తగ్గాలనుకునేవారికి సత్తు గొప్ప ఎంపిక. ఇది త్వరగా కడుపు నింపుతుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. దీనితో అనవసరమైన చిరుతిళ్లు తగ్గించుకోవచ్చు, బరువు తగ్గించే ఆహారంలో ఇది ఉత్తమమైనది.

**అధిక ప్రొటీన్:**

సత్తులో ఉండే ప్రొటీన్ కండరాల నిర్మాణానికి సాయపడుతుంది, ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. దీంతో అనవసరంగా తినడం తగ్గుతుంది, బరువు తగ్గడానికి ఇది కీలకం.

**ఫైబర్ పుష్కలం:**

సత్తులో గల ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, కడుపు ఉబ్బరం, మలబద్ధకం నివారిస్తుంది. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ పోషకాలను సరిగా గ్రహిస్తుంది, జీవక్రియ మందగించడం వల్ల వచ్చే బరువు పెరుగుదలను అడ్డుకుంటుంది.

**జీవక్రియను పెంచుతుంది:**

ఐరన్, మెగ్నీషియం, కాల్షియం లాంటి ముఖ్యమైన పోషకాలు సత్తులో ఉంటాయి. ఇవి జీవక్రియ ప్రక్రియలకు మద్దతు ఇస్తాయి. జీవక్రియ పెరిగితే క్యాలరీలు సమర్థంగా ఖర్చవుతాయి, వేగంగా బరువు తగ్గవచ్చు.

**రక్తంలో చక్కెర నియంత్రణ:**

సత్తుకు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంది. అంటే ఇది శక్తిని నెమ్మదిగా విడుదల చేస్తుంది, రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరగడాన్ని, తగ్గడాన్ని నివారిస్తుంది. స్థిరమైన రక్తంలో చక్కెర ఆకలి బాధలను నియంత్రిస్తుంది, ఎక్కువగా తినే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**శరీర శుద్ధికి సాయం:**

సత్తు సహజమైన డిటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది, శరీరం నుండి విష పదార్థాలను బయటకు పంపుతుంది. శుభ్రమైన వ్యవస్థ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, జీవక్రియను పెంచుతుంది, వ్యర్థాలను సమర్థంగా తొలగించడం ద్వారా బరువు తగ్గడానికి సాయపడుతుంది.

**తక్కువ క్యాలరీలతో శక్తి:**

అధిక క్యాలరీల ప్రాసెస్ చేసిన ఆహారాలకు భిన్నంగా, సత్తు సహజమైన శక్తి బూస్టర్. ఇది అనవసరమైన కొవ్వులు, చక్కెరలు లేకుండా నిరంతర శక్తిని అందిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి వ్యాయామానికి ముందు లేదా తర్వాత ఇది అద్భుతమైన పానీయం.

**బరువు తగ్గడానికి సత్తును ఐదు మార్గాల్లో తినవచ్చు:**

**సత్తు పానీయం:**

రెండు చెంచాల సత్తును ఒక గ్లాసు నీరు, చిటికెడు ఉప్పు, నిమ్మరసం కలుపాలి. ఈ పానీయం తక్కువ క్యాలరీలతో, ప్రొటీన్‌తో నిండి ఉంటుంది, గంటల తరబడి కడుపు నిండుగా ఉంచుతుంది. ఉదయం దీనిని తాగడం వల్ల జీవక్రియ నియంత్రణలో ఉంటుంది, రోజు మొత్తం ఆకలి తగ్గుతుంది.

**సత్తు మజ్జిగ:**

సత్తును మజ్జిగ, జీలకర్ర పొడి, నల్ల ఉప్పుతో కలిపి తాగాలి. ఇది ప్రొటీన్ నిండిన, జీర్ణక్రియకు అనుకూలమైన పానీయం. మజ్జిగ జీర్ణక్రియకు, గట్ ఆరోగ్యానికి సాయపడుతుంది, సత్తు ప్రొటీన్, ఫైబర్ అందిస్తుంది. సత్తు రోటి లేదా పరాటా: సత్తును గోధుమ పిండితో కలిపి పోషకమైన రోటి లేదా పరాటా చేయాలి. ఈ కలయిక నిరంతర శక్తిని అందిస్తుంది, ఆకలి బాధలను తగ్గిస్తుంది, ఎక్కువగా తినకుండా చేస్తుంది.

**సత్తు లడ్డూ:**

**సత్తును బెల్లం, కొద్దిగా నెయ్యి కలిపి లడ్డూలు చేయాలి. ఈ ఆరోగ్యకరమైన శక్తి లడ్డూలు తీపి కోరికలను తీరుస్తాయి, బరువు పెరగకుండా చూస్తాయి. చక్కెర చిరుతిళ్లకు ఇది మంచి ప్రత్యామ్నాయం.**

**సత్తు చిల్లా:**

సత్తు, తరిగిన కూరగాయలు, మసాలా దినుసులతో పిండి కలిపి పాన్‌కేక్‌లా కాల్చాలి. ఈ ప్రొటీన్ అధికంగా ఉండే వంటకం తేలికైనది, కడుపు నింపేది. ఇది ముఖ్యమైన పోషకాలను అందిస్తూ క్యాలరీల తీసుకోవడాన్ని నియంత్రిస్తుంది. ఈ వివిధ రూపాల్లో సత్తును రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా బరువు తగ్గించవచ్చు, అదే సమయంలో సరైన పోషణను, శక్తిని పొందవచ్చు.

## వంట రుచిని పెంచే ఆరోగ్య నిధి చింతపండు ప్రయోజనాలు తెలిస్తే అస్సలు విడిచిపెట్టరు











చింతపండును రోజువారీ వంటలలో ఉపయోగిస్తే దాని నుండి మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు అంటున్నారు పోషకాహార నిపుణులు. చింతపండులో విటమిన్ సి, విటమిన్ బి, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. చింతపండును రోజూ తినడం ద్వారా, అనేక ప్రాణాంతక వ్యాధుల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు అంటున్నారు నిపుణులు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం.. ఫైబర్ అధికంగా ఉండే చింతపండు తీసుకోవడం వల్ల శరీర జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. చింతపండు మంచి ప్రేగు కదలికను ప్రోత్సహిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అధిక బరువు ఉన్నవాళ్లు చింతపండును తీసుకోవడం వల్ల బరువు కంట్రోల్లో ఉంటుంది. ఊబకాయం సమస్యతో బాధపడేవారు చింతపండు తీసుకుంటే మంచిది. ఫైబర్ అధికంగా ఉండే చింతపండు తీసుకోవడం వల్ల శరీర జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. చింతపండు మంచి ప్రేగు కదలికను ప్రోత్సహిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అధిక బరువు ఉన్నవాళ్లు చింతపండును తీసుకోవడం వల్ల బరువు కంట్రోల్లో ఉంటుంది. ఊబకాయం సమస్యతో బాధపడేవారు చింతపండు తీసుకుంటే మంచిది.

1 / 5

చింతపండు శరీరం గ్లూకోజ్ వినియోగాన్ని పెంచడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. గుండె సమస్యల్ని పోగొట్టడానికి చింతపండు బాగా పనిచేస్తుంది. చింతపండు చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. చింతపండు తింటే శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెరుగుతుంది. దీంతో గుండె సమస్యలు రావు. చింతపండు శరీరం గ్లూకోజ్ వినియోగాన్ని పెంచడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. గుండె సమస్యల్ని పోగొట్టడానికి చింతపండు బాగా పనిచేస్తుంది. చింతపండు చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. చింతపండు తింటే శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెరుగుతుంది. దీంతో గుండె సమస్యలు రావు.

2 / 5

షుగర్ ఉన్న వాళ్లు చింతపండు తీసుకుంటే మంచిది. షుగర్ ఉన్న వాళ్ళు చింతపండు తీసుకోవడంతో ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ అవుతాయి. చింతపండును తీసుకోవడం వల్ల చర్మం హైడ్రేట్‌గా ఉంటుంది. పొడి చర్మం సమస్య దరి చేరదు. చర్మం పగలడం వంటి సమస్యలు రావుషుగర్ ఉన్న వాళ్లు చింతపండు తీసుకుంటే మంచిది. షుగర్ ఉన్న వాళ్ళు చింతపండు తీసుకోవడంతో ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ అవుతాయి. చింతపండును తీసుకోవడం వల్ల చర్మం హైడ్రేట్‌గా ఉంటుంది. పొడి చర్మం సమస్య దరి చేరదు. చర్మం పగలడం వంటి సమస్యలు రావు.

3 / 5

జీర్ణక్రియను మెరుగుపరచడానికి చింతపండు అద్భుతంగా పనిచేస్తుంది. చింతపండులో పొటాషియంతో పాటుగా పాలీఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. చింతపండులో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వలన కలిగే నష్టాన్ని తగ్గించగలవు. చింతపండును తీసుకోవడం వల్ల ఆకలి కంట్రోల్ అవుతుంది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి చింతపండు అద్భుతంగా పనిచేస్తుంది. చింతపండులో పొటాషియంతో పాటుగా పాలీఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. చింతపండులో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వలన కలిగే నష్టాన్ని తగ్గించగలవు. చింతపండును తీసుకోవడం వల్ల ఆకలి కంట్రోల్ అవుతుంది.

4 / 5

చింతపండులో యాంటీ ఇన్ఫ్లమెటరీ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి వాపు, మంటను తగ్గించడానికి ఉపయోగపడతాయి. చింతపండు తింటే ఆర్థరైటిస్ లాంటి సమస్యలను కూడా తగ్గుతాయి. చింతపండును తీసుకోవడం వలన రోగ నిరోధకశక్తి కూడా పెరుగుతుంది. వివిధ రకాల అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చు. ఆరోగ్యం బాగుంటుంది. చింతపండులో యాంటీ ఇన్ఫ్లమెటరీ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి వాపు, మంటను తగ్గించడానికి ఉపయోగపడతాయి. చింతపండు తింటే ఆర్థరైటిస్ లాంటి సమస్యలను కూడా తగ్గుతాయి. చింతపండును తీసుకోవడం వలన రోగ నిరోధకశక్తి కూడా పెరుగుతుంది. వివిధ రకాల అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చు. ఆరోగ్యం బాగుంటుంది.

## పాలలో లవంగాల పొడి కలిపి తాగితే ఎన్ని లాభాలో తెలుసా..?



ప్రాచీన ఆయుర్వేద శాస్త్రంలో లవంగానికి ప్రత్యేక స్థానం ఉంది. దీని వాసనతో పాటు ఆరోగ్యానికి ఇచ్చే మేలు వల్ల ఇది మన జీవితంలో భాగమైంది. లవంగాలను పొడి చేసి పాలలో కలిపి తాగితే ఇది సాధారణ పానీయంగా కాకుండా శరీరానికి ఎన్నో రకాల లాభాలను అందించే ఔషధంగా మారుతుంది. లవంగాల్లో ప్రోటీన్, ఐరన్, కాల్షియం, కార్బోహైడ్రేట్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి తగినంత శక్తిని అందించి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. పాలతో కలిపిన లవంగాల పొడి ఈ పోషకాలను శరీరానికి త్వరగా అందజేసే శక్తిని కలిగి ఉంటుంది. లవంగాన్ని పాలలో కలిపినప్పుడు.. అందులో కార్మినేటివ్, స్టిమ్యులెంట్ లక్షణాలు బలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని రక్తప్రసరణను మెరుగుపరచడమే కాకుండా.. రక్తపోటును కూడా నియంత్రించడంలో సహాయపడతాయి. అధిక బీపీ సమస్య ఉన్నవారు ఈ పానీయం రోజూ తాగితే క్రమంగా ఆ సమస్యలో ఉపశమనం కనిపించవచ్చు. ఏకధాటిగా పని చేసి అలసటకు లోనయ్యే వారు లేదా శారీరక శక్తి తగ్గినట్లు అనిపిస్తే లవంగాల పొడి కలిపిన పాలు తాగడం వల్ల తక్షణ శక్తిని అందుకోవచ్చు. ఈ మిశ్రమం శరీరంలోని బద్ధకాన్ని పోగొట్టి చురుకుదనాన్ని పెంపొందించగలదు. ముఖ్యంగా ఉదయాన్నే లేదా రాత్రి నిద్రకు ముందు తాగితే మంచి ఫలితం కనిపిస్తుంది. లవంగాల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, మెటబాలిజాన్ని వేగంగా నడిపించే గుణాలు.. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో సహాయపడతాయి. ఫలితంగా బరువు తగ్గాలనుకునే వారికి ఇది సహాయకారిగా మారుతుంది. ఆహారం సరైన రీతిలో జీర్ణమవడానికి ఇది దోహదం చేస్తుంది. పేగుల వ్యవస్థను శుభ్రపరచడం, హానికరమైన బ్యాక్టీరియా చేరకుండా చూడడం లవంగాల ముఖ్యమైన లక్షణాల్లో ఒకటి. పాలతో కలిపిన లవంగాల పొడి మిశ్రమం గ్యాస్ సమస్యలు, కడుపులో గందరగోళాలు, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించగలదు. దీని వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా పనిచేస్తుంది. ఇంకా లవంగ పాలను నిత్యం తాగడం వల్ల ఎముకలు, దంతాలు బలంగా మారతాయి. ముఖ్యంగా వయస్సుతో వచ్చే ఎముకల బలహీనత, బోలు ఎముకల వ్యాధిని తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ఇందులోని కాల్షియం, ఫాస్పరస్, మాంగనీస్ వంటి ఖనిజాలు ఎముకల పటుత్వాన్ని పెంపొందిస్తాయి. సాధారణంగా మనం లవంగాన్ని వంటలలో రుచి కోసం ఉపయోగిస్తుంటాము. కానీ దీన్ని పొడిగా తయారు చేసి పాలలో కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి చాలా విలువైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఇది సహజసిద్ధమైన రోగనిరోధక శక్తిని పెంచే ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల ఈ డ్రింక్ రోజువారీ ఆహారంలో భాగంగా తీసుకుంటే శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే అధిక మోతాదులో తీసుకోకూడదు. మితంగా మాత్రమే తీసుకోవాలి.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559